Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక : 69 పేజీలు 8 వెల : 5 శనివారం 30 ఆగష్టు 2025

ఉత్తేజిత దినపత్రిక
ఎడిటర్ : చంద్ర శేఖర్ యం
అక్షరాన్నే ఆయుధంగా మలుచుకున్న పత్రిక




వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

16వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉత్తేజిత దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

జన వాక్కులే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనులు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉత్తేజిత దినపత్రిక ఎడిటర్


టారీఫ్

| మల్టీకలర్ | బ్లాక్ & వైట్ పేజి |
|---|---|
| బ్యాక్ కవర్ పేజి మల్టీకలర్ : 50,000/- | బ్యాక్ పేజి : 20,000/- |
| ఇన్నర్ మల్టీకలర్ పేజి : 20,000/- | ఇన్నర్ పేజి : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజి : 70,000/- | ఫ్రంట్ పేజి : 30,000/- |

ప్రకటనదారులకు విజ్ఞప్తి...

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉత్తేజిత తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.





2లో..

# నేటి నుంచి తెలంగాణ అసెంబ్లీ

## కాళేశ్వరం, బిసి రిజర్వేషన్లపై చర్చ

## ఏర్పాట్లను సమీక్షించిన స్పీకర్

తెలంగాణ రాష్ట్ర శాసనసభ, శాసనమండలి సమావేశాల నేపథ్యంలో నిర్వాహణ, వసతులు, భద్రతా ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు, పోలీసుశాఖ ఉన్నతాధికారుల తో శాసనసభ భవనంలోని స్పీకర్ ఛాంబర్ లో తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ముందస్తు సమావేశం నిర్వహించారు.




# ఆహారశుద్ధి రంగంలో రూ.లక్ష కోట్ల పెట్టుబడులు

## రాష్ట్రంలో వచ్చే ఐదేళ్లలో సాధించేలా ప్రణాళిక

## ఇండియా ఫుడ్ మాన్యుఫ్యాక్చరింగ్ సదస్సులో సీఎం చంద్రబాబు

## జ్యోతి వెలిగించి

విశాఖపట్నం: ఆహారశుద్ధి, మత్స్యసంపద, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలకు రాష్ట్రాన్ని గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దుతామని, ఈ రంగాల ద్వారా వచ్చే ఐదేళ్లలో రూ.లక్ష కోట్ల పెట్టుబడులు సాధిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు. ట్రేడ్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (టీపీసీఐ) ఆధ్వర్యంలో శుక్రవారం విశాఖలో ఇండియా ఫుడ్ మాన్యుఫ్యాక్చరింగ్ సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీఎం మాట్లాడుతూ 'ప్రజల ఆహారపు అలవాట్లు, మారుతున్న జీవనశైలితో ఈ రంగంలో అపారమైన అవకాశాలు రానున్నాయి. పెట్టుబడులకు ఇదే సరైన తరుణం. ఫుడ్, బెవరేజస్ రంగంలో కొత్త ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు మా ప్రభుత్వం సిద్ధంగా ఉంది. అగ్రిటెక్ రంగంలో బిల్‌గేట్స్ ఫౌండేషన్‌తో కలిసి పనిచేస్తున్నాం. ట్రేసబిలిటీ, ధ్రువీకరణ, ప్యాకేజింగ్ వంటి సవాళ్లపై దృష్టి సారిస్తాం. ఏపీలో ఫుడ్ ప్రాసెసింగ్ సహా వ్యవసాయాధారిత పరిశ్రమలకు



సంబంధించి పెట్టుబడులను ప్రోత్సహించేందుకు అమరావతిలో టీపీసీఐ ఛాప్టర్ ఏర్పాటు ప్రకటన హర్షణీయం' అని పేర్కొన్నారు. ఇండియా ఫుడ్ మాన్యుఫ్యాక్చరింగ్ సదస్సులో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబుప్రతి నియోజకవర్గంలో పారిశ్రామిక పార్క్ 'ఆహారశుద్ధి నూతన విధానం 4.0 కింద రాష్ట్రంలోని పరిశ్రమలకు ప్రోత్సాహకాలు అందిస్తున్నాం. రూ.200 కోట్లకు పైగా పెట్టుబడులు దాటితే వాటిని మెగా ప్రాజెక్టులుగా పరిగణించి ప్రత్యేక ప్రోత్సాహకాలందిస్తాం. గతేడాది ఈ రంగంలో రూ.10 వేల కోట్ల పెట్టుబడులొచ్చాయి. ఏపీలో ఇప్పటికే 9 సమీకృత ఆహార పార్కులున్నాయి. ఫుడ్, బెవరేజ్ యూనిట్ల ఏర్పాటుకు అవకాశాలు కల్పిస్తూ రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేయనున్నాం. ఉమ్మడి చిత్తూరు, గుంటూరు, కోస్తాంధ్ర జిల్లాల్లో ఆక్వా, కాఫీ, మసాలాదినుసుల క్లస్టర్లున్నాయి. ఈ రంగంలో పెట్టుబడులకు అవకాశాలు ఆహ్వానిస్తున్నాయి' అని సీఎం వివరించారు.



2లో..

# ఏడుపాయల వద్ద వరద ఉధృతి

## భక్తులు రాకుండా హెచ్చరికలు జారీ



2లో..

# లంబాడీ, సుగాలీ, బంజారాలు ఎస్టీలు కాదు

## వారిని జాబితా నుంచి తొలగించాలని పిటిషన్

## విచారణ చేపట్టిన సుప్రీం...కేంద్ర, రాష్ట్రాలకు నోటీసులు


లంబాడీ, సుగాలీ, బంజారాలు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా మెరుగైన స్థానంలో ఉన్నారని పిటీషన్‌లో తెల్లం వెంకట్రావు పేర్కొన్నారు. వారిని ఎస్టీ జాబితాలో చేర్చడం వల్ల కోయ సామాజిక వర్గానికి అన్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు. శుక్రవారం జస్టిస్ జేకే మహేశ్వరి, జస్టిస్ విజయ్ బిష్ణోయ్‌లతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ జరిపింది.

# 21 ఏళ్ల వయసులోనే రాజకీయ ఆలోచనలు

## కమ్యూనిస్ట్ భావజాలం ప్రభావంతో ముందుకు

## 2019 ఎన్నికల్లో ఓటమి వల్ల గుణపాఠం

## విశాఖలో 'సేనతో సేనాని' కార్యక్రమంలో పవన్



విశాఖపట్టణం:తాను 21 సంవత్సరాల వయసులోనే రాజకీయ ఆలోచనలు మొదలుపెట్టాను అని, అప్పుడే కమ్యూనిజం చదివాను అని ఏపీ డిప్యూటీ- సీఎం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చెప్పారు. 2019 ఎన్నికల్లో ఓడిపోయినందుకు ఆనందంగా ఫీల్ అయ్యాను అని, ఆ భగవంతుడు కష్టాలు ఎలా ఉంటాయో తనకు చూపించాడన్నారు. ఏ పని ఎందుకు చేస్తానో తన కారణాలు తనకు ఉంటాయని, కొన్ని కఠినమైన నిర్ణయాలు కూడా తాను తీసుకోగలను అని తెలిపారు. సినిమా వలనే తాను ఇంత మందికి చేరువయ్యాను అని పవన్ స్పష్టం చేశారు. విశాఖలో 'సేనతో సేనాని' కార్యక్రమం జరుగుతున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా రెండో రోజు జనసైనికులు, వీర మహిళలతో పవన్ సమావేశం అయ్యారు.జనసైనికులు, వీర మహిళల సమావేశంలో జనసేనాని పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ... 'గత ప్రభుత్వం డబ్బులు పోగేసుకుంటే.. నేను మాటలు పోగేసుకుంటున్నాను. చూడటానికి నేను మీకు దూరంగా ఉన్నా. జనసేన పార్టీలో భావజాలం మన అందరినీ దగ్గర చేసింది. మొదట్లో ఉద్దానం సమస్య నాకు తెలియదు. కొంతమంది నా దృష్టికి తీసుకొచ్చారు. ఉద్దానం లాంటి సమస్య పరిష్కారం కావాలి అంటే సోషియో పొలిటికల్ కమిట్‌మెంట్ కావాలి. నా దృష్టికి ఏదైనా సమస్య వస్తే దాన్ని లాజికల్ ఎండ్ వరకు తీసుకెళ్తా. ఉద్దానం సమస్య పైనా అలాగే పని చేశాం' అని చెప్పారు. సినిమా వలనే నేను ఇంత మందికి చేరువయ్యాను. నేను ఎవరినీ కలవను అని అనుకుంటారు.. అది ఫిజికల్లీ ఇంపాసిబుల్. పార్టీ పెట్టిన కొత్తలో జనం తాకిడి.. ఓ సినిమా ఫంక్షన్ మాదిరి ఉండేది. నా భావాలేంటి, వీళ్లు ఇలా మీద పడిపోతున్నారేంటి అనుకునేవాడిని. జనం మీద పడడం నాకు పెద్ద అడ్డంకిగా మారింది. అన్నా మీకోసం కోసుకున్నాం, రక్తం చిందించాం అంటే అది మీ పర్సనల్. 2019 ఎన్నికల్లో ఓడిపోయినందుకు ఆనందంగా ఫీల్ అయ్యాను. భగవంతుడు నాకు కష్టాలు ఎలా ఉంటాయో చూపించాడు. 2019లో చాలా అవమానకరమైన ఓటమి చెందాను. ఏ పని ఎందుకు చేస్తానో నా కారణాలు నాకు ఉంటాయి. కొన్ని కఠినమైన నిర్ణయాలు కూడా తీసుకోగలను' అని పవన్ కళ్యాణ్ తెలిపారు. నా 21 సంవత్సరాల వయసులోనే రాజకీయ ఆలోచనలు

మొదలుపెట్టాను, కమ్యూనిజం చదివాను. 2019లో ఓడిపోయినప్పుడు

అందరూ నవ్వుతారని నాకు తెలుసు. ఓడిపోయాక మిగతా వారిని ట్రాక్లో పెట్టడానికి చాలా కష్టపడ్డాను. అవమానాలు పడేవాడు, ఆశలు గుండె నిండా నింపుకున్నవాడు ముందుకు వెళ్లలేడు. ఆశయాలు గుండెల్లో నింపుకుంటేనే ముందుకెళ్తారు. 2019 ముందు నాదెండ్ల మనోహర్ మాజీ స్పీకర్, జనసేన పీఏసీ చైర్మన్ మాత్రమే. కానీ ఇప్పుడు మంత్రి అయ్యారు, ఆ స్థాయికి మనం ఎదిగాం. జనసేన ఆడవాళ్లు పేరంటాలకు వచ్చేవారు కాదు, పోరాటాల కోసం ముందుకు వెళ్లేవారు. వీర మహిళలకు కత్తి స్వామి నేర్పించాలని అనిపిస్తుంది. ఒక్కోసారి క్లాసులు పెడదామని కూడా అనిపించింది' అని జనసేనాని పవన్ చెప్పుకొచ్చారు. ఉదయం పార్టీ ఆవిర్భావం నుండి కష్టపడి పనిచేసిన ముఖ్య కార్యకర్తలతో పవన్ సమావేశమయ్యారు. మధ్యాహ్నం జనసైనికులు, వీరమహిళలు, పార్టీ అనుబంధ విభాగాల ప్రతినిధులతో భేటీ- అయ్యారు. పార్టీ అభివృద్ధి, భవిష్యత్ కార్యాచరణ, కూటమి సహకారం వంటి అంశాలపై చర్చించి.. వారి వద్ద నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకున్నారు.

ఉత్తేజిత


## నేటి నుంచి తెలంగాణ అసెంబ్లీ

హైదరాబాద్: తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు శనివారం నుంచి అంటే.. ఆగస్టు 30వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాల్లో కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికతోపాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశంపై చర్చించ నున్నారు. తొలిరోజు దివంగత జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌కు సంతాపం ప్రకటిస్తారు.
నేటి నుండి ప్రారంభం కానున్న తెలంగాణ రాష్ట్ర శాసనసభ, శాసనమండలి సమావేశాల నేపథ్యంలో నిర్వాహణ, వసతులు, భద్రతా ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు, పోలీసుశాఖ ఉన్నతాధికారుల తో శాసనసభ భవనంలోని స్పీకర్ ఛాంబర్ లో తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ముందస్తు సమావేశం నిర్వహించారు. శాసన పరిషత్ చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , డిప్యూటీ- చైర్మన్ శ్రీ బండా ప్రకాష్ ముదిరాజ్ ,లెజిస్లేటివ్ సెక్రటరీ డా. వి.
నరసింహా చార్యులు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సెక్రటరీ రఘునందన్ రావు, అడిషనల్ సెక్రటరీ (ఫైనాన్స్)- రాయ రవి, డైరెక్టర్ (ప్రోటోకాల్)- శివలింగయ్య హాజరయ్యారు. హోం శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ- రవి గుప్తా, మహేష్ భగవత్, విక్రమ్ సింగ్ మాన్, సైబరాబాద్,రాచకొండ కమిషనర్లు సుధీర్ బాబు, అవినాష్ మహంతి, ఇంటెలిజెన్స్ ఐజి- కార్తికేయ, అసెంబ్లీ ఛీఫ్ మార్షల్- కర్ణాకర్, కౌన్సిల్ చీఫ్ మార్షల్ సంజీవ రెడ్డిలు హాజరయ్యారు.

## ఆర్థిక పరిస్థితిపై తప్పుదోవ పట్టిస్తున్న ప్రభుత్వం

హైదరాబాద్:రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితిపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కెటిఆర్ ఎక్స్ వేదికగా విమర్శించారు. రాష్ట్రం ప్రతి నెలా రూ. 7,000 కోట్ల రుణ వడ్డీ చెల్లిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇతర మంత్రులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. అయితే, కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) నివేదిక ఈ వాదన తప్పు అని తేల్చిందని స్పష్టం చేశారు. వాస్తవానికి, గత నాలుగు నెలల్లో సగటు- నెలవారీ వడ్డీ చెల్లింపు కేవలం రూ. 2,300 కోట్లు- మాత్రమేనని (4 నెలల్లో రూ. 9,355 కోట్లు- ) పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి ఉద్దేశపూర్వకంగా రాష్ట్ర రుణభారాన్ని ఎక్కువ చేసి చూపిస్తుందని విమర్శించారు. తెలంగాణ ప్రజలను తప్పుదారి పట్టించే ఈ దుష్ప్రచారాన్ని వెంటనే ఆపాలని, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా ప్రజల జీవనం స్తంభించిపోయిందని కెటిఆర్ అన్నారు. ఈ వర్షాల వల్ల పెద్ద ఎత్తున ప్రాణ, ఆస్తినష్టం జరిగిందని, ప్రజలు సహాయం కోసం ఎదురు చూస్తున్నారని తెలిపారు. కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం ప్రజల కష్టాలను పట్టించుకోకుండా, విలాసవంతమైన, లాభదాయకమైన ప్రాజెక్టులపై సమీక్షలు నిర్వహిస్తున్నారని విమర్శించారు. రూ. 3,50,000 కోట్ల 2036 ఒలింపిక్స్ నిర్వహణ, రూ. 1,50,000 కోట్ల మూసీ సుందరీకరణ, రూ. 225 కోట్ల హైదరాబాద్ బీచ్ ప్రాజెక్టుల గురించి చర్చలు జరుపుతున్నారని పేర్కొన్నారు. ప్రజల గోడును గాలికొదిలేసి, డబ్బు సంపాదించే పనులపైనే రేవంత్ అండ్ కో దృష్టి పెట్టిందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం సిగ్గు లేకుండా వ్యవహరిస్తుందని, ఇది ప్రజా పాలన కాదని ట్వీట్ చేశారు. కష్టాలను అధిగమించి మనకు స్ఫూర్తినిచ్చిన అద్భుతమైన క్రీడాకారులను మనం గౌరవించుకోవాలని కెటిఆర్ పిలుపునిచ్చారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ధ్యాన్ చంద్ జయంతిని గుర్తు చేసుకుంటూ కెటిఆర్ టీ-÷-వట్ చేశారు. ఆటలు మనకు సహకారం, పోరాట స్ఫూర్తిని నేర్పిస్తాయని అన్నారు. 'మనం కిందపడితే అది ముఖ్యం కాదు, మళ్లీ ఎలా పైకి లేచామన్నదే ముఖ్యం' అని పేర్కొన్నారు.

## దెబ్బతిన్న పంచాయితీరాజ్ రోడ్ల పునరుద్ధరణ

హైదరాబాద్: రాష్ట్రంలో భారీ వర్షాలకు దెబ్బతిన్న పంచాయతీరాజ్ రహదారులను వీలైనంత త్వరగా పునరుద్ధరించాలని పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. భారీ వర్షాలకు రహదారులు దెబ్బతిన్న నేపథ్యంలో సీతక్క పంచాయతీరాజ్ ఇఎన్‌సి ఎన్. అశోక్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ అధికారులతో శుక్రవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. దెబ్బతిన్న రహదారుల వివరాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా 1291 ప్రాంతాల్లో రహదారులు, కల్వర్టులు దెబ్బతిన్నట్లు- ఇంజినీరింగ్ అధికారులు మంత్రికి నివేదించారు. వీటి తాత్కాలిక మరమ్మత్తుల కోసం రూ. 22.71 కోట్లు-, శాశ్వత మరమ్మత్తుల కోసం రూ. 352 కోట్లు-, మొత్తంగా గ్రామీణ రహదారుల పునరుద్ధరణకు రూ. 374.71 కోట్లు- అవసరమని ప్రాథమికంగా అంచనా వేసినట్లు- తెలిపారు. మొత్తం 22 గ్రామాలకు రాకపోకలు దెబ్బతినగా, వాటిలో 14 గ్రామాలకు తాత్కాలికంగా రహదారులను పునరుద్ధరించామని వెల్లడించారు. మిగిలిన గ్రామాలకు పునరుద్ధరణ పనులు కొనసాగుతున్నట్లు- ఇఎన్‌సి అశోక్ మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రజలకు రవాణా ఇబ్బందులు లేకుండా వీలైనంత త్వరగా రహదారుల పునరుద్ధరణ పనులు చేపట్టాలని ఆదేశించారు. రాకపోకలు పూర్తిగా దెబ్బతిన్న గ్రామాలకు యుద్ధ ప్రాతిపదికన రోడ్ల మరమ్మత్తులు చేపట్టాలని సూచించారు. వర్షాలకు తడిచి కూలే ప్రమాదం ఉన్న పంచాయతీరాజ్ భవనాలను తక్షణం ఖాళీ చేయించాలని ఆదేశించారు. పంచాయతీరాజ్ ఇంజనీర్లు క్షేత్రస్థాయిలో ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు వేగంగా చేపట్టాలని మంత్రి సీతక్క స్పష్టం చేశారు.

## ఏడుపాయల వద్ద వరద ఉధృతి

మెదక్‌ప్రముఖ దేవాలయం ఏడుపాయల టెంపుల్ వద్ద వరద ప్రవాహం ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో ఆలయం పూర్తిగా వరద నీటిలో మునిగిపోయింది. వరదనీరు దేవాలయం పైవరకు చేరుకుంది. వరద పొటెత్తడంతో దేవాలయం వైపు భక్తులు వెళ్లొద్దని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో కుండపోత వానలు పడుతున్నాయి. ముఖ్యంగా కామారెడ్డి, మెదక్, సిద్ధిపేట, నిజామాబాద్ తదితర జిల్లాల్లో వానలు దంచికొడుతున్నాయి. భారీ వర్షాలకు కామారెడ్డి పట్టణం వరదల్లో చిక్కుకుంది. జిల్లాల్లోని పలు గ్రామాలు, తండాలను వరద ప్రవాహం ముంచెత్తింది. దీంతో వరద ప్ర భావిత ప్రాంతాల్లో దారుణ పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసులు, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు రంగంలోకి దిగి వరదల్లో చిక్కుకున్నవారిని రక్షించి సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు.



# మెరుగైన బోధన దిశగా ప్రమాణాలు



హైదరాబాద్:పాఠశాలలు మొదలు విశ్వ విద్యాలయాల వరకు ప్రతి విద్యా సంస్థలోనూ మెరుగైన బోధన సాగాలని.. విద్యా బోధనలో నాణ్యత ప్రమాణాలు మరింతగా పెంచాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. పాఠశాలలు, కళాశాలలు, ప్రొఫెషినల్ కోర్సులు బోధించే కళాశాలల్లో విద్యార్థులు, బోధన సిబ్బందికి ఫేషియల్ రికగ్నేషన్ తప్పనిసరి చేయాలని సీఎం ఆదేశించారు. పాఠశాల నుంచి విశ్వవిద్యాలయాల వరకు విద్యా బోధనలో నాణ్యతా ప్రమాణాలు మరింత పెంచాలని రేవంత్‌రెడ్డి అధికారులకు సూచించారు. ముఖ గుర్తింపుతో హాజరు శాతం మెరుగవడంతో పాటు- ప్రొఫెషనల్ విద్యాసంస్థల్లో లోటు-పాట్లను అరికట్టవచ్చన్నారు. విద్యాశాఖపై ఐసీసీలో సీఎం సమీక్ష నిర్వహించారు. విద్యాశాఖ పరిధిలో అదనపు గదులు, వంట గదులు, మూత్రశాలలు, మరుగుదొడ్లు, ప్రహరీల నిర్మాణం వేర్వేరు విభాగాలు చేపట్టడం సరికాదని సీఎం అభిప్రాయపడ్డారు. నిర్మాణాల నాణ్యతా ప్రమాణాలు, పర్యవేక్షణ, నిధుల మంజూరు, జవాబుదారీతనం కోసం ఒకే విభాగం కింద ఉండాలన్నారు. మధ్యాహ్న భోజన పథకం బిల్లుల చెల్లింపును గ్రీన్ ఛానల్‌లో చేపట్టాలని.. ఈ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం చేయవద్దని అన్నారు. కం-టైనర్ కిచెన్లకు ప్రాధాన్యమివ్వాలని తెలిపారు. కంటైనర్లపై సోలార్ ప్యానెళ్లతో అవసరమైన విద్యుత్ వినియోగించుకోవచ్చని సూచించారు. ప్రతి పాఠశాలలో క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. అవసరమైతే కాంట్రాక్టు పద్ధతిలో వ్యాయామ ఉపాధ్యాయులను నియమించే అంశాన్ని పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణాన్ని పర్యవేక్షిస్తున్న విద్యా, సంక్షేమ వసతుల అభివృద్ధి సంస్థ కిందనే రాష్ట్రంలోని అన్ని విద్యా సంస్థల నిర్మాణాలు కొనసాగాలని సీఎం ఆ
దేశించారు. ఈ సంస్థకు అవసరమైన ఇంజినీరింగ్, ఇతర సిబ్బందిని ఇతర విభాగాల నుంచి వెంటనే డిప్యూటేషన్‌పై తీసుకోవాలని సూచించారు. మధ్యాహ్న భోజన బిల్లుల చెల్లింపును గ్రీన్ ఛానల్‌లో చేపట్టాలని... ఈ విషయంలో ఎటువంటి అలసత్వం చూపొద్దని సీఎం అన్నారు. తెలంగాణలోని మహిళా కళాశాలలు, బాలికల పాఠశాలల్లో మూత్రశాలలు, మరుగుదొడ్లు, ప్రహరీల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని సీఎం ఆదేశించారు. కం-టైనర్ కిచెన్లకు ప్రాధాన్యమివ్వాలని.. కం-టైనర్లపైన సోలార్ ప్యానెళ్లతో అవసరమైన విద్యుత్ వినియోగించుకోవచ్చని సీఎం తెలిపారు. ప్రతి పాఠశాలలో క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. అవసరమైతే కాంట్రాక్ట్ పద్ధతిన వ్యాయామ ఉపాధ్యాయులను నియమించే అంశాన్ని పరిశీలించాలని అధికారులను సీఎం ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కింద పాఠశాలల్లో పారిశుద్ధ్య పనులకు సంబంధించిన బిల్లులు తక్షణమే విడుదల చేయాలని సీఎం ఆదేశించారు. సంక్షేమ గురుకుల పాఠశాలల్లోని బాలికలకు వివిధ అంశాలపై కౌన్సెలింగ్ ఇచ్చేందుకు మహిళా కౌన్సెలర్లను నియమించాలని సీఎం సూచించారు. విద్యా రంగంపై పెడుతున్న ఖర్చును తాము ఖర్చుగా కాక పెట్టు-బడిగా చూస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. యంగ్ ఇండియా ఇంటెగ్రేటెడ్ రెసిడెన్షియల్స్ స్కూళ్లతో పాటు- విద్యా రంగం అభివృద్ధికి తీసుకునే రుణాలను ఎఫ్ఆర్‌బీఎం పరిమితిలో లేకుండా చూడాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు విజ్ఞప్తి చేశారని సీఎం తెలిపారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదువుతున్న వారిలో 90 శాతానికి
పైగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలే ఉన్నారని, ఈ విషయాన్ని నిర్ధారించేందుకు గత పదేళ్లలో ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదివిన వారి వివరాలపై నివేదిక రూపొందించాలని సీఎం ఆదేశించారు. సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు
వేం నరేందర్ రెడ్డి, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి బి.అజిత్ రెడ్డి, ముఖ్యమంత్రి ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి యోగితా రాణా, ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి, సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ శ్రీదేవసేన, పాఠశాల విద్యా శాఖ సంచాలకుడు నవీన్ నికోలస్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు దెబ్బమీద దెబ్బ !

ఇప్పటికే యూరియా కొరతతో తీవ్ర ఇబ్బందులు పడ్డ రైతులపై దెబ్బమీద దెబ్బ అన్నట్లుగా అకాల వర్షాలు తీవ్రంగా దెబ్బతీసాయి. పలు జిల్లాల్లో విపరీతమైన భారీ వర్షాలతో పంటలన్నీ నీటమునిగాయి. వేసిన పంటలన్నీ నీటి పాలయ్యాయి. పెట్టుబడులు పూర్తిగా తుడిచి పెట్టుకు పోయాయి. అనేక జిల్లాల్లో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. ఉత్తరాది రాష్ట్రాల్లోనూ ఇలాగే ఉంది. వరదలు వచ్చిన ప్రతిసారీ పంటనష్టం సకాలంలో అందడం లేదు. ప్రభుత్వం నష్టం అంచనా వేసి ఇచ్చే అరకొర పరిహారం కూడా ఎప్పుడు అందుతుందో తెలియదు. ఇకపోతే యూరియా సమస్య ఇప్పటికీ పరిష్కారం కాలేదు. దీనిని బట్టి రైతులు ఎంతగా ఇబ్బంది పడుతున్నారో అర్థం చేసు కోవచ్చు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నంత మాత్రాన కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతులను ఇబ్బంది పెట్టడం తగదు. బిజెపి నేతలు కూడా స్థానిక సమస్యపై చర్చించకుండా ఇక్కడి ప్రభుత్వంపైనే నిందలు వేసి చేతులు దులుపుకున్నారు. ప్రభుత్వం పలుమార్లు విన్నవించినా పెద్దగా స్పందించలేదు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు కేటాయించిన ఎరువులు కోటాను పరిశీలిస్తే తెలంగాణపై కొంత పక్షపాతం చూపిస్తున్నట్టుగానే కనిపిస్తోంది. ఈ సంవత్సరం పంటల సేద్యం పెరగవచ్చుననే దృష్టితో రాష్ట్రం 20 లక్షల మెట్రిక్ టన్నులు కేటాయించాలని కోరితే, రాష్ట్రానికేంద్రం కేటాయించింది 9.80 లక్షల టన్నులు మాత్రమే. ఆగస్టు ఆఖరినాటికి 8.30 లక్షల టన్నులు సరఫరా చేయాల్సిఉండగా ఈనెల ఆఖరికి వచ్చింది 5.66 లక్షల టన్నులు మాత్రమే. ఆ వివరాలు వ్యవసాయశాఖ మంత్రి పత్రికా ముఖంగా వివరించారు. ఇంకా సుమారు 3 లక్షల టన్నుల లోటు ఉండటం.. సకాలంలో కేంద్రం సరఫరా చేయకపోవటంతో రాష్ట్రవ్యాప్తంగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని.. ఎప్పటికప్పుడు వస్తున్న ఎరువులను మానిటరింగ్ చేస్తూ యూరియాను డిమాండ్ ఉన్న ప్రాంతానికి పంపిస్తున్నామని, రైతులు ఎరువులు దొరకవని ఆందోళన చెందనవసరం లేదని ప్రభుత్వంప్రకటించింది. రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ నాయకులు.. పాలకుల వైఫల్యమే అంటూ, ఎరువులు సరఫరా చేయలేని చేతకాని ప్రభుత్వాలంటూ విమర్శనాస్త్రాలు గుప్పిస్తున్నారు. విమర్శలు, మాటలు పక్కకుపెట్టి యుద్ధప్రాతిపదికన ఎరువులు సరఫరా జరిగేలా చూడమని రైతులు ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. నిజానిజాలు పరిశీలించకుండా రాష్ట్రంలో ఒకరిపై ఒకరు రాజకీయ విమర్శలు చేసుకుంటున్నారు. రైతులు రాత్రింబవళ్లు సహకార బ్యాంకు గోదాముల వద్ద క్యూలైన్లో ఉంటూ.. పట్టా పాస్ బుక్కులు, చివరికి చెప్పులు కూడా క్యూలైన్లలో పెడుతూ, లైన్ లో ఘర్షణలు పడుతూ, కొన్నిచోట్ల లాఠీచార్జీలు జరిగిన సంఘటనలు కూడా ఉన్నాయి. ఎందుకు ఈ పరిస్థితి వచ్చింది? దీనికి బాధ్యులు ఎవరన్నది ఆలోచించాలి. రాష్ట్రాలకు యూరియా కేటాయింపులు, సరఫరా పూర్తిగా కేంద్ర ఎరువులు, రసాయనాల మంత్రిత్వ శాఖ పరిధిలో ఉంటాయి. రాష్ట్రం గత ఏడాది వేసిన పంటలను దృష్టిలో పెట్టుకుని 10 శాతం విస్తీర్ణం పెరుగుతుందని అంచనా వేస్తూ కేంద్ర ప్రభుత్వానికి ఖరీఫ్ సీజన్ రాకముందే ప్రణాళిక రూపొందించి, 20 లక్షల మెట్రిక్ టన్నులు ఎరువులు కావాలని కేంద్రాన్ని కోరింది. గతంలో ఇచ్చిన 2 లక్షల టన్నులు ఇప్పటికే రాష్ట్రం వద్ద నిల్వలు ఉన్నాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వెల్లడించారు. ఎప్పటికప్పుడు పంపుతున్నామని.. రూ. 80,000 కోట్లు సబ్సిడీ భరించామని చెప్పడం హాస్యాస్పదంగా ఉంది. యూరియాపై ప్రభుత్వం భరిస్తున్న సబ్సిడీ ఎక్కువగా ఉంది. ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకోవాలి. చైనా నుంచే 20 శాతం దిగుమతి చేసుకోవాలి. సబ్సిడీని తగ్గించుకొనే ఎత్తులో భాగంగా తక్కువలో తెప్పించుకొనే ప్రయత్నం చేస్తుందని
కేంద్రంపై విమర్శలు ఉన్నాయి. ఏదేమైనా అన్నదాతలకు అగచాట్లు- తప్పట్లేదు. ప్రస్తుతం వేసిన పంటలకు 15 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు అవసరం ఉందని రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రభుత్వాన్ని కోరుతోంది. దాంతో డిమాండు ఎక్కువగా ఉండి.. సరఫరా తక్కువగా ఉండటంతో.. పంపిణీ కేంద్రాల దగ్గర వేకువ జాము నుంచే పడిగాపులు కాస్తున్నప్పటికీ సరుకు కొంతమందికే అందటంతో ఆందోళన మొదలయ్యింది. డిమాండును అడ్డుపెట్టుకొని పలుచోట్ల నల్ల బజారు విక్రయాలు యధేచ్ఛగా రూ. 266 బస్తాను రూ. 400 వరకు అమ్ముతున్నారని విమర్శలు వస్తున్నాయి. పారిశ్రామిక అవసరాల కోసం వ్యవసాయ యూరియాను దారి మళ్ళిస్తున్నట్టు ఆరోపణలు ఉన్నాయి. అతిగా రసాయన ఎరువుల వినియోగం, పంట మార్పిడి విధానం లేనందున నేలలో మంచి బ్యాక్టీరియా నశిస్తుంది. అతిగా నీరు పెట్టడం, ఎరువులు, రసాయనాలు వాడటం వల్ల భూసారం క్షీణిస్తుంది. రసాయన ఎరువులు, గుమ్మరిస్తే ఫల సాయం రెట్టింపు కాదు. దీనిపై రైతాంగంలో అవగాహన పెంచడంలో ప్రభుత్వాల వైఫల్యం.. మన ఆహార భద్రతనే ప్రమాదంలోనికి నడుతుంది. సాగు భూములను కాపాడుకోవాలంటే ఎప్పటికప్పుడు భూసార పరీక్షలు నిర్వహిస్తూ, తగినంత పరిణామంలోనే ఎరువులు చల్లేలా అన్నదాతను చైతన్య పరచాలని భారత వ్యవసాయ పరిశోధన మండలి హెచ్చరించింది. అయితే మోడీ నేతృత్వంలోని కేంద‌ప్రభుత్వం ఇప్పటివరకు ఒక్కటంటే ఒక్క రైతు అనుకూల నిర్ణయం తీసుకోలేదు. అప్పుడప్పుడూ మద్దతు ధరలు పెంచడం తప్ప చేసిందేమీ లేదు. రైతుల సంఘాల నుంచి వ్యతిరేకతలు, ఆందోళనలు వస్తున్నా చర్చించడం లేదు. సాగుచట్టాలు తీసుకుని వచ్చాక అవి ఎందుకు మంచివో చెప్పలేక పోయింది. వాటిని రద్దుచేస్తున్న సమయంలోనూ ఎందుకు రద్దు చేస్తుందో చెప్పలేదు. గత పదేళ్లలో దేశవ్యాప్తంగా జాతీయ సాగు విధానం తీసుకుని రావవడంలోనూ.. దేశీయంగా పంటలను ప్రోత్సహించడంలోనూ విఫలమయ్యింది. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామన్న మోడీ పండించిన పంటలను కొనుగోలు చేసే దిక్కు లేకుండా చేసింది. దేశీయంగా
పంటలు పండుతున్నా ఎగుమతులపై ఆంక్షలు విధిస్తున్నారు. దీంతో రైతులు పోరుబాట పడుతున్నారు. ఈ పరిస్థితి నుంచి బయటపడే విధానాలు రావాలి. అందుకు తగిన కృషి చేయాలి.

## యూరియా సరఫరాలో అరకొర కేటాయింపులు

### రైతుల అవస్థలు పట్టించుకోని ప్రభుత్వాలు

అనురావతి: ఎరువులకు కొరత లేదని, త్వరలోనే యూరియా వచ్చేస్తుందని సర్కారు చెబుతుండగా పరిస్థితి అంత ఆశాజనకంగా ఏమీ లేదు. గత ఖరీఫ్ రాష్ట్రంలో 6.32 లక్షల టన్నుల యూరియా అమ్మకాలు జరిగాయి. 2025 ఖరీఎ÷-లో కేంద్రం 6.22 లక్షల టన్నులకు కేటాయింపు తగ్గించింది. ప్రభుత్వ గణాంకాల మేరకు... నెల వారీ అవసరాల మేరకు ఆగస్టుకు 4.67 లక్షల టన్నులు కావాలి. ఇప్పటికి 3.37 లక్షల టన్నులు వచ్చాయంటోంది. ప్రారంభ నిల్వలతో కలిపి 4.82 లక్షల టన్నులు అమ్ముడయ్యాయి. ఇంకా 1.52 లక్షల టన్నులు అందుబాటు- లో ఉన్నాయి. విజయనగరం, మన్యం, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, నెల్లూరు, కర్నూలు, నంద్యాల, అనంతపురం, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో ఆగస్టుకు అవసరమైన యూరియాలో భారీ లోటు- నెలకొంది. మార్క్‌ఫెడ్ తీసుకున్న 70 శాతం యూరియాను తమ గోదాములలో నిల్వపెట్టి బాగా ఇబ్బంది ఉన్న ప్రాంతాల్లోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలకు (పిఎసిఎస్), రైతు సేవా కేంద్రాలకు (ఆర్ఎస్) పంపుతామంటోంది. ఆ విధంగా పంపిన యూరియాలో అధిక భాగం స్థానిక అధికార కూటమి నాయకుల నియంత్రణలోకి వెళుతోంది. ఒక వైపు మార్కెట్లో యూరియా కనిపించకపోవడం మరోవైపు సహకార సంస్థలకు చేరిన ఎరువు సక్రమ పద్ధతిలో పంపిణీ జరగకపోవడంతో రైతులకు యూరియా అగచాట్లు- మరింత పెరిగాయి. రైతుల యూరియా కష్టాలను పరిష్కరించాల్సిన రాష్ట్ర టిడిపి కూటమి ప్రభుత్వం తన అనాలోచిత నిర్ణయాలతో మరిన్ని సమస్యలను సృష్టిస్తోంది. సబ్సిడీ భారాన్ని తగ్గించుకునేదాంట్లో భాగంగా యూరియా కేటాయింపులను తగ్గించిన కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి రాష్ట్రాని అవసరమైన యూరియాను సాధించే బదులు, ఇక్కడికి వచ్చిన ఎరువులో అత్యధిక వంతు తానే తీసుకొని రైతులకు పంపిణీ చేయ నిశ్చయించడంతో కొత్త సమస్య ముందుకొచ్చింది. కేంద్రం నుంచి ఎపికి దిగుమతవుతున్న యూరియాలో 70 శాతం మార్క్ఫెడ్కు, తతిమ్మా 30 శాతం ప్రైవేటు డీలర్లకు అంది. ప్రభుత్వ ఈ చర్యను ఎరువుల కంపెనీలు, డీలర్లు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. సరిగ్గా యూరియా కొరత తలెత్తిన సమయంలో సర్కార్ తన వాటా పెంచడంతో కంపెనీలు రాష్ట్రానికి యూరియాను దాదాపు బంద్ చేశాయి. తాము యూరియా వ్యాపారం చేయబోమని డీలర్లు మొరాయిస్తున్నారు. దాంతో మార్కెట్లో అమాంతం యూరియా కనిపించని విపత్కర పరిస్థితి నెలకొంది. ఈ పరిణామంతో యూరియా కొరత మరింత తీవ్రమై రైతుల్లో ఆందోళన అధికమైంది.

## ఉపరాష్ట్రపతి ఎన్నికలపై బిఆర్ఎస్ అనాసక్తి

### ఎన్నికకు దూరంగా ఉండాలనేయోచనలో పార్టీ?

హైదరాబాద్,ఆగస్ట్29(ఆర్ఎన్ఎ): ఉప రా ష్ట్రపతి ఎన్నికల సమయం దదగ్గర పడుతున్నా విపక్ష బిఆర్ఎస్ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. కాంగ్రెస్, ఎన్డిఎ కూటమిలకు తాము దూరమని ఇప్పటికే కెటిఆర్ ప్రకటించారు. ఈ రెండింటి వల్ల ఒరిగిందేమీ లేదని అంటోంది. దీనిని బట్టి చూస్తుంటే ఉప రాష్ట్రపతి ఎన్నికకు దూరంగా ఉండాల ని బిఆర్ఎస్ పార్టీ నిర్ణయించినట్లు తెలుస్తుంది. ఎన్నికల్లో పాల్గొనడం వల్ల వచ్చే ఉపయోగం ఏమీ లేదని కెటిఆర్ గట్టిగానే వాదిస్తున్నారు. దీంతో వచ్చే నెల 9న జరగనున్న ఉపరాష్ట్రపతి ఎన్నకిలో ఎన్డిఎ అభ్య ర్థికి గానీ, విపక్షాల అభ్యర్థికి గానీ ఓటు వేయకుండా తటస్థంగా ఉండాలని పా ర్ట అధిష్టానం నిర్ణయించినట్లు సమాచారం. ఈ విషయంపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. తెలంగాణ రాష్ట్రా నికి సెప్టెంబర్ 9లోపు ఎవరు 2 లక్షల టన్నుల ఎరువులు తీసుకువస్తా రో ఆ పార్టీ ఉపరాష్ట్రపతి అభ్యర్థికి బిఆర్ ఎస్ మద్దతు ఇస్తుందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తేల్చి చెప్పారు. అయితే ఇప్పటివరకు కెటిఆర్ డిమాండ్ పై కాంగ్రెస్ పార్టీ కానీ, బిజెపి పార్టీ స్పందించలేదు.
నిజానికి యూరియా సమస్య కేంద్ర ప్రభుత్వం చేతుల్లో ఉంటుంది. దీనికి కాంగ్రెస్‌తో పెద్దగా సంబంధం లేదు. అందువల్ల అధికార పార్టీ యూరియా సరఫరా చేస్తే బిజెపికి మద్దతు ఇచ్చే అవకాశం ఉంది.

## ఆయల్‌పామ్‌కు అనుకూల వాతావరణం

ఖమ్మం: రాష్ట్రంలో ఆయిల్ పాం సాగుకు అనుకూల వాతావరణం ఉందని, దీంతో జిల్లాలో రైతులను పెద్ద ఎత్తున ప్రోత్స హిస్తున్నారు. పంట పెట్టుబడులను తగ్గించే ప్రయత్నంలో భాగంగా అనేక జిల్లాల్లో ఆయిల్ పామ్‌కు ప్రత్యేక ప్రోత్సాహకాలు అందచేస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా దీనిని కొనసాగిస్తోంది. ప్రత్యేకించి వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు కూడా రైతులను ప్రోత్సహిస్తున్నారు. ఈ క్రమంలో రైతులకు పదేపదే ఇదే విషయం చెప్పి వారిని ఆయిల్ పామ్ సాగువైపు మళ్లేలా చేస్తున్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలో రైతులు పెద్ద ఎత్తున సాగు చేసేందుకు ముందు కొచ్చారు. దీనికి సంబంధించి హార్టికల్చర్ శాఖ ఒక నివేదిక రూపొందించింది. ఖమ్మం, సిద్దిపేట, నిజామాబాద్ తదితర జిల్లాల్లో ఇప్పటికే సాగు చేపట్టారు. వాతారణంతో పాటు,నీటి లభ్యత కూడా ఎక్కువగా ఉందని అధికారులు అంచనాకు వచ్చారు. ఉమ్మడి ఆదిలాబాద్, ఖమ్మం,వరంగల్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఈ పంట సాగు చేసేందుకు అనుకూలంగా ఉంది. నూనె గింజల ఉత్పత్తికి ఉష్ణోగ్రతలు,సాగుకు అనుగుణంగా దిగుబడి ఇచ్చే నేలలు ఉన్నాయని అధికారులు వెల్లడించారు. ఫలితంగా రైతాంగం ఆయిల్ పాం సాగుకు ఆసక్తి చూపుతు న్నారు. ఎకరా వరి సాగయ్యే నీటితో మూడెకరాల పామాయిల్ పంట సాగవుతుందని, అంతర పంటలతో అధిక లాభాలు వస్తాయని
చెబుతున్నారు. ఆయిల్ పాం సాగుపై మొదటి నుంచీ మంత్రి నిరంజన్ రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టారు. ఎప్పటికప్పుడు అధికారులతో సమన్వయం చేస్తున్నారు. జిల్లాలో ఇప్పటివరకు వర్షాలు కురిసి నీరు సమృద్ధిగా ఉంటే వరి పండిస్తున్నారు. ఆయిల్ పాం ప్రత్నామ్నాయ పంట కానుంది. రాబోయే రెండేండ్లలో తెలంగాణ వ్యాప్తంగా 42,250 ఎకరాల్లో సాగుచేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టు కుంది. ఇప్పటికే 2,500 ఎకరాల్లో తెలంగాణ ఉద్యానవన శాఖ ప్రయోగాత్మకంగా ప్రారంభించింది. మొత్తం 246 మండలాలు అనుకూలంగా ఉన్నట్లు సర్వేలో తేలింది. ఈ సాగు వల్ల రైతులను పంట మార్పిడి వైపు ప్రోత్సహించినట్లు అవుతుందని ప్రభుత్వం భావిస్తోంది.అందుకే దీనివైపు రైతులు మొగ్గు చూపేలా చేస్తోంది. ఖమ్మం, నిజామబాద్ లాంటి జిల్లాలు ప్రయోగాలకు ప్రసిద్దం. ఇప్పటికైతే ఇక్కడ అడుగు పడలేదు. అయితే ఏదైనా పంటప్రయోగం జరగగాలంటే ఇక్కడి రైతులు ముందుకు వస్తారు. వ్యవసాయశాఖ ఈ మేరకు ఆయా జిల్లాల్లో అనుకూలంగా ఉన్న పరిస్థితులను అంచనా వేస్తున్నారు. ప్రోత్సాహం అందించడంతో పాటు సబ్సిడీ కూడా అందుతున్న కారణంగా ఆయిల్ పామ్ సాగు చేసేందుకు రైతులు ఆసక్తి కనబరుస్తున్నారు. ఆయిల్ పామ్ సాగు కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందిస్తోంది. మొక్కదశ నుంచి మార్కెటింగ్ వరకు అన్ని రకాలుగా సాయం చేయనుంది. రైతులకు మొక్కను రూ. 25లకే అందిస్తారు. మొక్కలను కూడా ఉపాధిహామీ పథకం కింద అధికారులు నాటించనున్నారు. మొక్కలను పెంచడానికి ఈ ప్రాంతంలోనే అధికారులు నర్సరీని కూడా ఏర్పాటు చేయనున్నారు. సబ్సిడీపై వారికి డ్రిప్ పరికరాలు ఇవ్వనున్నారు. మార్కెట్ సౌకర్యం కల్పించేందుకు
జైపూర్ వద్ద ఆయిల్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయనున్నారు. దీంతో రైతులకు మార్కెటింగ్ సౌకర్యం కోసం తిప్పలు కూడా తప్పనున్నాయి. ఇక సాగు విషయానికి వస్తే ఖర్చు కూడా తక్కువగా ఉంటుందని, నామమాత్రపు ఎరువులు వాడితే సరిపోతుందని అధికారులు చెబుతున్నారు.

## గిడుగు రామ్మూర్తి జయంతి

విజయనగరం:తెలుగులో వాడుక భాషా ఉద్యమ పితామహుడైన గిడుగు వెంకట రామమూర్తి తెలుగు కోసం ఎంతగానో కృషి చేశారు. ఆయన ఉద్యమ ఫలితంగా వాడుక భాషకు మర్యాద దక్కింది. గ్రాంధిక భాషలో ఉన్న తెలుగు వచనాన్ని ప్రజల వాడుకభాషలోకి తీసుకు వచ్చి, తెలుగులో వ్యావహారిక భాషోద్యమానికి మూలపురుషుడైనారు. గిడుగు రామ్మూర్తి జనవరి 22, 1940న మరణించారు. గిడుగు రామ్మూర్తి జయంతి ఆగస్టు 29 ని 'తెలుగు భాషా దినోత్సవం' గా జరుపుకుంటున్నాము. ఆగష్టు 29, 1863న శ్రీకాకుళం జిల్లా పర్వతాలపేట గ్రామంలో జన్మించారు. తండ్రి వీర్రాజు పర్వతాలపేట ఠాణాలో రెవెన్యూ అధికారిగా పనిచేస్తుండేవారు. చిన్న వయస్సులోనే రామమూర్తి తండ్రిని కోల్పోయారు. విజయనగరంలో మేనమామగారి ఇంట్లో ఉంటూ రామమూర్తి చదువు కొనసాగించారు.

ఉత్తేజిత దినపత్రిక



# గంగమ్మ ఒడిలోకి బొజ్జ గణపతయ్య.



ఉత్తేజిత ప్రతినిధి.నందికొట్కూరు: ఆగస్టు 29



నందికొట్కూరు, జూపాడు బంగ్లా మండలంలో వాడవాడలా కొలువుదీరిన గణనాథుడు శుక్రవారం గంగమ్మ ఒడికి చేరాడు. ధూప, దీప నైవేద్యాలతో విశేష పూజలందుకున్న బొజ్జ గణపయ్యకు భక్తులు ఘనంగా వీడ్కోలు పలికారు. అల్లూరు, కొణిదెల, నాగటూరు, మండ్లం, తంగ డంచ, బొల్లవరం, మల్యాల తదితర గ్రామాలలో ఆయాచోట్ల ఉత్సాహంగా సాగిన గణేష్ ఊరేగింపు లో డప్పు చప్పుళ్లకనుగుణంగా యువతీ యువకులు నృత్యాలు చేశారు. కోలాటాలు ఆడి సందడి చేశారు. 'గణపతి బప్పా మోర్యా' నినాదాలతో ప్రధాన వీధులన్నీ మారుమోగాయి. కేసి కాలువ, వాగులు, చెరువుల్లో నమజ్జనం చేసి వెళ్లిరా.. విఘ్నేశ్వరా అంటూ భక్తులు సాగనంపారు. ఎక్కడ ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా నందికొట్కూరు రూరల్ సీఐ సుబ్రహ్మణ్యం, అర్బన్ సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్త్ చర్యలు చేపట్టారు.

కొణిదెల వినాయక లడ్డు రూ. 34వేలు.

వేలంలో దక్కించుకున్న శేషన్న, నారాయణ.

వినాయక నిమజ్జనం సందర్భంగా కొణిదెల గ్రామంలో వినాయక లడ్డు వేలం పాటలో 34వేలు ధర పలికింది. వినాయక చవితి సందర్భంగా నందికొట్కూరు మండలం కొణిదెల

లో గణేష్ యూత్ ఆధ్వర్యంలో వినాయక విగ్రహం ఏర్పాటు చేశారు. మూడవ రోజు గణేష్ నిమజ్జనం సందర్బంగా లడ్డు వేలం వేశారు. 20 కిలోల లడ్డు ను మండ్ల శేషన్న 21వేలు, 10కిలోల లడ్డు రూ, 13,500 లకు వేలంలో దక్కించుకున్నారు. ఈ స్థాయిలో లడ్డు వేలంలో పాడడం ఇదే మొదటిసారి అని గ్రామ సర్పంచ్ కొంగర నవీన్. ఆలయ కమిటీ ధర్మకర్త కిరణ్ కుమార్, గణేష్ కమిటీ సభ్యులు బెస్త రాజు తెలిపారు.

# ఎరువులను ఎంఆర్పి ధరలకే అమ్మాలి: ఎ.ఓ మల్లేష్ కుమార్

సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్ ఆగస్టు 29



ఎరువులను ఎమ్మార్పీ ధరల కన్నా ఎక్కువగా అమ్మినట్లయితే అలాంటి షాపుల పైన చర్యలు తీసుకొని, లైసెన్స్ సస్పెండ్ చేయడం జరుగుతుందని సి.బెళగల్ మండల వ్యవసాయ అధికారి మల్లేష్ కుమార్ అన్నారు. శుక్రవారం సి.బెళగల్ మండల కేంద్రంలోని ఓం మురళి సాయి ఆగ్రో ఏజెన్సీస్, శివ సాయి ఫర్టిలైజర్స్ మరియు శ్రీ మంజునాథ ట్రేడర్స్ దుకాణాలను మండల వ్యవసాయ అధికారి ఆకస్మికంగా తనిఖీ చేసి, దుకాణాలలోని స్టాక్ నిలువలను, రిజిస్టర్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ సి.బెళగల్ మండలంలో మొత్తం 87.4టన్నుల యూరియా,32.1 టన్నుల పొటాష్, 90.05 టన్నుల డిఏపి,36.4సింగిల్ సూపర్ పాస్పెట్ ,831.25 టన్నుల యూరియా నిల్వ ఉందని తెలిపారు. కావున రైతులు ఎవరు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. ఎరువులు తీసుకునేటప్పుడు రైతులు తప్పనిసరిగా ఆధార్ కార్డు తీసుకుని ఈపాస్ మిషన్ యంత్రం ద్వారా వేలిముద్రలు తీసుకోవాలని తెలిపారు. ఎరువులు కొన్న తర్వాత రైతులు రసీదు, బిల్లులు తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు. వ్యవసాయ అధికారి వెంట ఎంపీఈఓ వెంకటేశ్వర్లు, డీలర్లు పాల్గొన్నారు.

# తిరుమలలో ఘన వ్యర్థాల నిర్వహణపై టీటీడీ ఈవో సమీక్ష





తిరుమల,ఉత్తేజిత ప్రతినిధి, ఆగస్టు 29

. తిరుమలలో ఘన వ్యర్థాల నిర్వహణపై టీటీడీ ఈవో శ్రీ జె.శ్యామలరావు, అదనపు ఈవో శ్రీ సి.హెచ్.వెంకయ్య చౌదరితో కలిసి శుక్రవారం తిరుమలలోని అన్నమయ్య భవనంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ తిరుమలలో ఉత్పత్తి అవుతున్న తడి చెత్తను ఉపయోగించి బయో గ్యాస్, ఎరువులు తయారు చేయడం కోసం టీటీడీ%-%ఐఓసీఎల్ భాగస్వామ్యంతో బయోగ్యాస్ ప్లాంట్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విభజన అవసరం లేకుండా ఏవిధంగా వ్యర్థాల నిర్వహణను సమర్థవంతంగా అమలు చేయగలమో అలాంటి పద్ధతులను అన్వేషించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో పాల్గొన్న ప్రముఖ శాస్త్రవేత్త పద్మశ్రీ శరద్ ఖలే, బయోడిగ్రేడబుల్ వ్యర్థాలను ఉపయోగించి బయో గ్యాస్ ఉత్పత్తి చేయడం పర్యావరణ అనుకూల పరిష్కారం అని పేర్కొన్నారు. త్వరలో టీటీడీకి అనువైన ప్రణాళికను అందజేస్తానని హామీ ఇచ్చారు. అలాగే కూరగాయల వ్యర్థాలతో ఇళ్లలోనే సేంద్రీయ ఎరువులు తయారీ విధానాన్ని ప్రదర్శించారు. ఈ సమావేశంలో టీటీడీ సీఈ శ్రీ సత్యనారాయణ, ఈఈ శ్రీ సుధాకర్, డిప్యూటీ ఈవో శ్రీ సోమన్నారాయణ, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ మధుసూదన్, శాస్త్రవేత్తలు శ్రీ సందీప్ అసోలేకర్, శ్రీ బౌనిపుర్తే తదితరులు పాల్గొన్నారు.

## ఆదోని జిల్లాగా చేయాలని జై భీమ్ ఎమ్మార్పీఎస్ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు డిమాండ్ జై భీమ్ ఎమ్మార్పీఎస్

కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి



ఆదోని ఆగస్టు 29 శుక్రవారం పట్టణంలో జై భీమ్ ఎమ్మార్పీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రశాంత్ కుమార్ మాదిగ ఆధ్వర్యంలో నేడు కర్నూలు జిల్లా ప్రైవేట్ ఆవరణం నందు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఈ సందర్భంగా జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు చిక్కం జానయ్య మాదిగ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదోని జిల్లాని త్వరగా ఏర్పాటు చేస్తే అంటరానితనం కులవివక్షత ఆర్థిక సమానతలు కొంతవరకు తొలగిపోయి అభివృద్ధి పథంలో నడుస్తూ, వలసలు తగ్గిపోతావని మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఆదోని మండల అధ్యక్షుడు గుమ్మల రాజేంద్ర, జై భీమ్ ఎమ్మార్పీఎస్ కర్నూలు జిల్లా నాయకులు పోలకల్ మహేష్, పోలకల్ సత్యరాజు తదితరులు పాల్గొన్నారు.



## తెలుగు భాషను కాపాడుకుందాం

ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు ఆగస్టు 29

తెలుగు భాషను కాపాడుకుందామని తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా శుక్రవారం కర్నూల్ జిల్లా పరిషత్ నందు మండల పరిషత్ సమావేశలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిడిపి లీగల్సేల్ రాష్ట్ర కార్యదర్శి, సీనియర్ లాయర్ గంజాయి నాగముని,మాజీ ఎంపీ సంజీవ్ కుమార్ నవ్యాంధ్రప్రదేశ్ స్టూడెంట్ ఫెడరేషన్ అధ్యక్షులు రాజన్న లు పాల్గొని పేర్కొన్నారు. ముఖ్య అతిథులు మరియు డాక్టర్ కేవీ సుబ్బారెడ్డి డి.ఎస్.పి మహబూబ్ బాషా,కల్కురా చంద్రశేఖర్ శర్మ,రిటైర్డ్ తెలుగు అధ్యాపకులు భాషా, న్యాయవాది రవికుమార్, ఒకేషనల్ ప్రిన్సిపల్ నాయక్ లు ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలుగును బ్రతికించాలా తెలుగు తల్లిని బ్రతికించాలా రెండు రాష్ట్రాల్లో రెండు తొమ్మిది కోట్ల ప్రజానీకం ప్రతి ఒక్కరు కూడా తెలుగు భాష పైన మమకారం పెంచుకోవాలన్నారు. అదేవిధంగా కావాల్సిన యుగానికి ఆంగ్లం భాష కూడా పట్టు సాధించాలని విద్యార్థులకు సందేశం ఇవ్వడం జరిగింది. అనంతరం ముఖ్య అతిథులను ప్రదేశ్ స్టూడెంట్ ఆర్గనైజేషన్ సన్మానించారు.

# తీరనున్న యూరియా కష్టాలు

హైదరాబాద్: యూరియా కోసం ఎదురు చూస్తోన్న రైతులకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు శుభవార్త చెప్పారు. యూరియా సరఫరా కోసం రాష్ట్ర ప్రభుత్వం చేసిన ప్రయత్నాలు ఫలిస్తున్నాయని.. ఇందులో భాగంగానే వచ్చే రెండు రోజుల్లో గద్వాల, పెద్దపల్లి, జగిత్యాల, వరంగల్, సనత్ నగర్, జడ్చర్ల, కరీంనగర్, పందిళ్లపల్లి, గజ్వేల్, మిర్యాలగూడ, నాగిరెడ్డిపల్లికి 21,325 మెట్రిక్ టన్నుల యూరియా వస్తుందని తెలిపారు. 2025, సెప్టెంబర్ మొదటి వారంలోగా గంగవరం, దామ్ర, కరాయికల్ పోర్టుల నుంచి మరో 29,700 మెట్రిక్ టన్నుల యూరియా వస్తుందని చెప్పారు. పోర్టుల నుంచి ఆదిలాబాద్, జడ్చర్ల, గద్వాల, వరంగల్, మిర్యాలగూడ, పందిళ్లపల్లి, సనత్ నగర్, గజ్వేల్ ప్రాంతాలకు యూరియా చేరుకుంటుందని.. అక్కడి నుంచి డిమాండ్ పరంగా జిల్లాలకు పంపిణీ చేస్తామని తెలిపారు.

గత రెండు రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షం కురిసిన విషయం తెలిసిందే. ఈ వర్షానికి రాష్ట్రంలోని చాలా జిల్లాలో తీవ్రంగా పంట దెబ్బతిన్నది. ఈ క్రమంలో శక్రవారం సాయంత్రంలోగా పంట నష్టంపై సమగ్ర నివేదిక అందించాలని అధికారులను మంత్రి తుమ్మల ఆదేశించారు. బృందాలుగా ఏర్పడి జిల్లాలలో పర్యటించి, పంట నష్టం వివరాలను సేకరించాలని అధికారులకు సూచించారు. ఈ మేరకు వరద ప్రభావిత జిల్లా కలెక్టర్లతోమంత్రి తుమ్మల మాట్లాడారు. తెలంగాణ కాంగ్రెస్ నేతల ఒత్తిడి వల్ల కేంద్ర ప్రభుత్వం యూరియాను సరఫరా చేసిందని పేర్కొన్నారు. యూరియా కొరతతో కొంతమంది రాజకీయలు చేశారని మండిపడ్డారు. యూరియాను త్వరలోనే అన్ని జిల్లాలకు సరఫరా చేస్తామని మంత్రి ధీమా వ్యక్తం చేశారు.

సీఎం రేవంత్ రెడ్డి కూడా సాయంత్రం వరదల పంట నష్టంపై సమావేశం నిర్వహిస్తారని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు.

# మానేరులో చిక్కుకున్న వ్యక్తి

రాజన్నసిరిసిల: తెలంగాణ రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలకు పలు జిల్లాలు అతలాకుతలమయ్యాయి. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఒక తల్లి ఆందోళన గుర్తించిన రెస్క్యూ బృందాలు రంగంలోకి దిగాయి. వరదల్లో చిక్కుకున్న తన కుమారుడు జంగం స్వామి కోసం తల్లి లక్ష్మి 30 గంటల పాటు ఎదురుచూసింది. పనుల నిమిత్తం బయటకు వెళ్లిన స్వామి భారీ వర్షాల కారణంగా సుడిగుండం వరద నీటిలో చిక్కుకున్నాడు. ఈ విషయం తెలుసుకున్న ఆ తల్లిగుండె.. ఒక్కసారిగా బద్దలైంది. తన కొడుకు తిరిగి వస్తాడో.. రాడో.. అన్న భయంతో ఆవేదన చెందింది. అధికారుల కాళ్ల మీద పడుతూ.. తన కొడుకుని రక్షించాలని వేడుకుంది. అయితే.. స్వామితో పాటు మరో నలుగురు వ్యక్తులు మానేరులో చిక్కుకుపోయారు. దీంతో వారిని రక్షించడానికి రెస్క్యూ బృందం ఎంత ప్రయత్నం చేసిన ప్రతికూల వాతావరణం కారణంగా ప్రయత్నాలు విఫలమయ్యాయి. చూస్తుండగానే.. 30 గంటలు గడిచిపోయాయి. వారు మానేరుపైనే ఉన్నారు. వారు తిరిగి వస్తారా.. అనే సందేహం అందరిలో మొదలయ్యింది. దీంతో ఇదంతా చూస్తున్న తల్లి ఆవేదన కోపం రూపంలో బయటకు వచ్చింది. నాయకులు తన కొడుకును రక్షించలేకపోతే వారు నాయకులుగా ఉండి ఎందుకని మండిపడ్డింది. తన కుమారుడిని రక్షించడానికి మళ్లీ ప్రయత్నించాలని ఆమె అధికారులను కోరింది. దీంతో రెస్క్యూ బృందం కొన్ని గంటలు శ్రమించి.. స్వామితో పాటు- మానేరులో చిక్కుకపోయిన వారిని రక్షించింది. దీంతో ఆ తల్లి 30 గంటల నిరీక్షణకు తెరపడింది. కొడుకు తిరిగి రావడంతో.. తల్లి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ఇద్దరు ఒకరినొకరు ఆలింగనం చేసుకున్నారు. తనను రక్షించిన రెస్క్యూ బృందంకు కృతజ్ఞతలు తెలిపారు. తనకు ఇది రెండవ జీవితామని స్వామి పేర్కొన్నారు.

## జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్

కామారెడ్డి: భారీ వర్షాల కారణంగా కామారెడ్డి జిల్లాలోని 44వ నంబరు జాతీయ రహదారి పై భారీగా ట్రాఫిక్ జామ్ శుక్రవారం కూడా కొనసాగింది. పోలీసులు రంగంలోకి దిగి వాహనాలు మెల్లగా కదిలేలా చర్యలు చేపట్టారు. రోడ్డు కోతకు గురికావడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. హైదరాబాద్ నుంచి ఆదిలాబాద్ వైపు వెళ్తున్న వాహనాలు నెమ్మదిగా కదిలాయి. సుమారు గంటకు పైగా ఈ పరిస్థితి నెలకొంది. సదాశివనగర్ మండలం నుంచి భిక్కనూర్ టోల్‌గేట్ వరకు సుమారు 15 కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. బుధవారం, గురువారం కురిసిన వర్షాలకు టెక్రియాల్, సారంపల్లి వద్ద బ్రిడ్జి కోతకు గురైంది. మరోచోట రోడ్డు కొట్టుకుపోయింది. ఈ నేపథ్యంలోనే బుధవారం నుంచి వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. గురువారం రాత్రి కూడా వాహనాలు పెద్దఎత్తున నిలిచిపోవడంతో పరిస్థితిని ఎస్పీ రాజేశ్ చంద్ర పర్యవేక్షించారు. ట్రాఫిక్ జామ్ సమస్యలతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. త్వరగా రహదారులకు మరమ్మతులు చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఇదిలావుంటే కామారెడ్డి జిల్లాను భారీ వర్షం కకావికలం చేసింది. దీనినుంచ ఇప్పట్లో తేరుకునేలా లేదు. కామారెడ్డి పట్టణంతోపాటు రాజంపేట, భిక్కనూరు, దోమకొండ మండలాల్లో జనజీవనం స్తంభించింది. రాజంపేట మండలంలోని ఆర్గొండ గ్రామంలో 24 గంటల్లో అత్యధికంగా 44 సెం.మీ. వర్షపాతం నమోదైంది. మరికొన్ని మండలాల్లో 20 సెం.మీ. మేర వర్షం కురిసింది. కామారెడ్డి పట్టణంలోని పెద్దచెరువు అలుగు ఉధృతంగా ప్రవహించడంతో హైదరాబాద్‌కు వెళ్లే మార్గంలోని పైవంతెన మీది నుంచి నీరు ప్రవహించింది. సిరిసిల్ల మార్గంతోపాటు- నిజాంసాగర్ మార్గంలోనూ రోడ్లు ధ్వంసమవడంతో పట్టణానికి మూడు వైపులా రాకపోకలకు ఆటంకం కలిగింది. పెద్దచెరువు అలుగుతో కిందనున్న జీఆర్ కాలనీలో ఇళ్లలోకి నీళ్లు చేరాయి. పదుల సంఖ్యలో కార్లు, ద్విచక్రవాహనాలు కొట్టుకుపోయాయి. భిక్కనూరు- తలమడ్ల స్టేషన్ల మధ్యలో రామేశ్వరపల్లి గ్రామశివారులో వరద ఉధృతికి రైల్వేకట్ట తెగింది. రైల్వేట్రాక్ కింద కంకర, మట్టి కొట్టుకుపోయాయి. దీంతో నిజామాబాద్-హైదరాబాద్ మార్గంలో రైళ్లు నిలిచాయి. జాతీయ రహదారి 44పై భిక్కనూరు టోల్‌గేట్ వద్ద ఎడ్లకట్ట వాగు ప్రవాహం చేరడంతో పాక్షికంగా రోడ్డు దెబ్బతింది. భిక్కనూరు వద్ద రహదారిపై 20 కి.మీ.కు పైగా వాహనాలు గంటల తరబడి నిలిచాయి. అధికారులు వారికి ఆహారంతోపాటు- తాగునీరు సమకూర్చారు. కామారెడ్డి మండలం క్యాసంపల్లి వద్ద నిజామాబాద్ వెళ్లే మార్గంలో గురువారం జాతీయ రహదారి కుంగిపోయింది. టేక్రియాల్ వద్ద పెద్దచెరువు ప్రవాహంతో ఒకవైపు మొత్తం జాతీయ రహదారి కుంగింది. జిల్లావ్యాప్తంగా 130 రోడ్లు ధ్వంసమయ్యాయి. నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండలం

హోన్నాజీపేట, వాడి గ్రామాల్లో చెరువు కట్టలు తెగడంతో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. డిచ్‌పల్లి మండలంలోని ధర్మారం గ్రామ ప్రజలను వరద నీరు చుట్టు-ముట్టింది. రెంజల్ మండలంలోని కందకుర్తి గోదావరి ఒడ్డున ఉన్న ఆశ్రమంలోకి నీరు చేరడంతో సాధువుల్ని, పశువుల్ని రక్షించేందుకు రెస్క్యూ సిబ్బంది శ్రమిస్తున్నారు.

## జిల్లాలో వరదల్లో కృషి చేసిన సహాయక బృందాలు

నిజామాబాద్, భారీ వర్షాలతో పలుచోట్ల చిక్కుకు పోయిన వారిని రెండు ఎన్డీఆర్ఎఫ్, ఆరు ఎస్డీఆర్ఎఫ్ బృందాలు కాపాడాయి. జిల్లాలో 14 ఆపరేషన్లు నిర్వహించి 775 మందిని కాపాడాయి. రాజంపేట మండల కేంద్రానికి చెందిన ఇప్పకాయల వినయ్‌కుమార్(28) ఇంటి గోడ కూలి మృతిచెందారు. అతను గుండారంపల్లె దవాఖానాలో వైద్యుడిగా పని చేస్తున్నారు. తన ఇంట్లోకి నీళ్లు రావడంతో.. రంధ్రం చేస్తుండగా గోడకూలి పైన పడటంతో అక్కడికక్కడే మృతిచెందారు.




# గిడుగు వెంకట రామమూర్తి జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్..

**తెలుగు భాష ఔన్నత్యానికి గిడుగు వెంకట రామమూర్తి విశేష కృషి చేశారు : జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ పిల్లలు తెలుగు రాయడం, చదవడం, మాట్లాడడం పట్ల మక్కువ చూపాలి : డిఆర్ఓ నరసింహులు**

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి,ఆగస్టు 29**

తెలుగు భాష ఔన్నత్యానికి గిడుగు వెంకట రామమూర్తి విశేష కృషి చేశానని జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ తెలిపారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోనే సమావేశ మందిరం నందు పర్యాటక శాఖ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన తెలుగు భాషా దినోత్సవ%శీ% సందర్భంగా గిడుగు వెంకట రామమూర్తి జయంతి పురస్కరించుకొని డిఆర్ఓ నరసింహులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు శివ శంకర్ నాయక్, రోజ్ మాండ్ ల తో కలిసి వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్...ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. వాడుక భాషాయోధుడు, వ్యవహారిక భాషోద్యమానికిపితామహుడు గిడుగు వెంకట రామమూర్తి పంతులు విశేష కృషి చేశారని పేర్కొన్నారు. గ్రాంధిక భాష వల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులను గమనించి వ్యవహారిక భాషోద్యమానికి గిడుగు రామమూర్తి నాంది పలికారన్నారు. వాడుకు భాషా యోధుడిగా, వ్యవహారిక భాషోద్యమ పితామహుడిగా గిడుగు వెంకట రామమూర్తి చేసిన విశేష కృషి కారణంగానే ఆయన పుట్టినరోజు తెలుగు భాషా దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. పిల్లలందరూ తెలుగు భాష యొక్క ప్రాముఖ్యత తెలుసుకొని తెలుగు భాష పై మక్కువ చూపించాలని తెలిపారు. డిఆర్ఓ మాట్లాడుతూ.. గిడుగు వెంకట రామమూర్తి జయంతి సందర్భంగా వారు తెలుగు భాషకు చేసిన సేవల కు గుర్తింపుగా ఈరోజు తెలుగు భాషా దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు. పిల్లలందరూ తెలుగులో చదవడం, రాయడం మాట్లాడడం చాలా ముఖ్యమైన విషయాలని, ఇంగ్లీష్ మాధ్యమం రావడం వలన తెలుగులో మాట్లాడడం అనేది చాలా అరుదుగా కనిపిస్తుందని తెలిపారు. పిల్లలు ప్రతిరోజు తెలుగు పత్రికలను చదవాలని, వేమన రచించిన సుమతి శతకాలను అవగాహన చేసుకుని వాటిపట్ల మక్కువ చూపించాలని తెలిపారు. తెలుగు భాష దినోత్సవ సందర్భంగా తెలుగు పండితులందరిని ఈరోజు సన్మానించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమం అనంతరం జాయింట్ కలెక్టర్ తెలుగు భాషకు సేవ చేస్తున్న పండితులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మెగా డీఎస్సీని పారదర్శకంగా నిర్వహించాం

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**

**ఎమ్మిగనూరు ఆగస్టు 29 శుక్రవారం**

**మాజీ సీఎం జగన్ డీఎస్సీ ఇస్తానని యువతకు మోసం చేశారు**

**టీచర్లకు ఇబ్బంది పెట్టి ధర్నా చేసే పరిస్థితికి తీసుకొచ్చిన వైసీపీ**

**14 ఏళ్ల సీఎం హెూదాల్లో 13 సార్లు డీఎస్సీ జరిపిన ఘనత చంద్రబాబుకే దక్కుతుంది**

**బిఇంతమందికి అవకాశం కల్పించిన మంత్రి నారా లోకేష్ కు ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి**

**అమ్మకు, చెల్లికి, ప్రజలకు మోసం చేసిన జగన్**





కూటమి ప్రభుత్వం 16, 347 మెగా డీఎస్సీని దిగ్విజయంగా పూర్తి చేసిందని ఇందుకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయనాగేశ్వర్ రెడ్డి గారు తెలిపారు. శుక్రవారం ఆయన నివాసంలో విలేఖర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం డీఎస్సీకి సమాధి కట్టిందని ఆరోపించారు. మాజీ సీఎం జగన్ డిఎస్సి అసలు పట్టించుకోకుండా ఒక్క నోటిఫికేషన్ కూడా ప్రకటించదలేదన్నారు. దొడ్డిదారిన యువత బాగు పడటం ఇష్టంలేని ప్రతిపక్ష నేత మెగా డీఎస్సీని ఆపేందుకు 24 కేసులు వేయించాడన్నారు. అవన్నీ తట్టుకొని మెగా డీఎస్సీ ప్రక్రియ ను పూర్తి చేసిన ఘనత మంత్రి నారా లోకేష్ కు దక్కుతుందన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రతి మంచి పనికి వైసిపి పార్టీ ఓర్వలేక బురద చెల్లుతున్నారని మండిపడ్డారు. నాడు నేడులో కేవలం రంగులు పూసి అవినీతి చేసి దండుకున్నారన్నారు. విద్యా వ్యవస్థను అస్తవ్యస్తంగా తయారు చేసిన వైసీపీ 14 నెలల్లో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రక్షాళన చేస్తున్నారన్నారు. 14 సంవత్సరాల ముఖ్యమంత్రి హెూదాల్లో 13 సార్లు డీఎస్సీ జరిపి 1 లక్ష 80 వేల 208 పోస్టులను భర్తీ చేసిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. 2014-2019 మధ్య 2 డీఎస్సీలు జరిపి 18వేల ఉపాధ్యాయ పోస్టులను తెలుగుదేశం ప్రభుత్వం భర్తీ చేసిందని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారు తెలిపారు. కూటమి ప్రభుత్వం సమగ్ర శిక్షా సొసైటీ ఆధ్వర్యంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాల్లో ఖాళీగా ఉన్న 729 నాన్ టీచింగ్ స్టాఫ్ పోస్టులను భర్తీ చేసిందన్నారు. 90 మంది ఎస్టీ యువతను కొత్తగా ఉపాధ్యాయులుగా నియమించిందని, 700 కోయభారతి టీచర్ పోస్టులుభర్తీ చేశామన్నారు. జూనియర్
కాలేజీల్లో 700 మంది సిబ్బంది సేవలు పునరుద్ధరణ చేశామని, 476 ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో 3619 మంది కాంట్రాక్టు లెక్చరర్ల సేవలు పునరుద్ధరణ చేశామన్నారు. టీచర్లపై పని ఒత్తిడి తగ్గించేందుకు గత ప్రభుత్వంలో ఆరు రకాల బడుల విధానం ఉండగా.. తమ కూటమి ప్రభుత్వం వాటిని తొమ్మిది రకాల బడులుగా మార్చిందన్నారు. తమ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విద్యా వ్యవస్థను గొప్పగా తీర్చిదిద్దేందుకు
అన్ని విధాలా కృషి చేస్తున్నామన్నారు. అలాగే ఎమ్మిగనూరు ప్రాంతానికి రైల్వే లైన్ కేంద్ర ప్రభుత్వం డిపిఆర్ సిద్ధం చేసిందని తెలిపారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# బేతంచెర్ల పట్టణంలో త్రాగునీటి సమస్యలను పరిష్కరించాలి

**పట్టణంలో ప్రజా ఆరోగ్యాన్ని కాపాడాలి**

**మున్సిపల్ ఆఫీసులో జరిగే అవినీతి అక్రమాలపై సమగ్ర విచారణ చేపట్టాలి**

**బేతంచర్ల : ఉత్తేజిత ప్రతినిధి**




: బేతంచర్ల పట్టణ పరిధిలో ఆయా కాలనీలలో నెలకొన్న ప్రజా సమస్యలను పరిష్కరించాలని సిపిఐ మండల కార్యదర్శి భార్గవ్ సిపిఎం మండల కార్యదర్శి మధుశేఖర్ ల ఆధ్వర్యంలోస్థానిక నగర పంచాయతీ కార్యాలయం ఎదుట నిరసన నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి భార్గవ్,సిపిఎం మండల కార్యదర్శి మధు శేఖర్,సిపిఎం సీనియర్ నాయకులు ఎల్లయ్య,సిపిఐ పట్టణ కార్యదర్శి నాగరాజు, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్ లు మాట్లాడుతూ... పట్టణంలో నెలకొన్న త్రాగునీటి సమస్యలతో పాటు పారిశుద్ధ్య పనులు చేపట్టకపోవడంతో బేతంచర్ల పట్టణంలో విష జ్వరాలు ప్రబలిపోయి ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారని నిత్యం దోమల ఈగల సంగీత వాయిద్యాలతో నరకయాతన చూస్తున్నారని సుమారు నెల రోజుల కిందట పట్టణంలో విష జ్వరాలు ప్రబలకుండా చర్యలు చేపట్టి ఈగలు దోమల నియంత్రణకు ఫాగింగ్ చేయాలి అని కమిషనర్ గారికి విన్నవించుకున్న ఈ రోజుకు కూడా పట్టించుకున్న పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు ఏదైనా ధృవీకరణ పత్రాలు అవసరమై మున్సిపల్ కార్యాలయానికి వస్తే చిన్న పనికి సైతం నెలల తరబడి తిరగాల్సిన పరిస్థితి ఉందని పట్టణంలో రెక్కాడితే కానీ డొక్కాడని దినసరి కూలీలు వారి పనిని వదిలిపెట్టి ఆఫీసులో చుట్టూ తిరిగి ఆర్థికంగా చితికి పోతున్నారని, చిన్న పనికి సైతం కార్యాలయంలో అవినీతి పెచ్చుమీరిపోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు, కుక్కల దాడుల్లో చిన్నపిల్లవాడు మరణించిన అనేకమార్లు కుక్కల దాడులు పునరావృతం అవుతున్న కుక్కలు నియంత్రిస్తున్నామని చెప్పి కేవలం ప్రకటనలతో కాలం వెళ్లబుచ్చుతున్నారని,మరోవైపు పందులు ఆవులు పట్టణ పురవీధుల గుండా తిరగడంతో వాహనదారులు ఇబ్బందులకు గురవుతూ అనేక ప్రమాదాలు జరిగి కాళు చేతులు విరకొట్టుకుని ఇల్లలో ఉండాల్సిన పరిస్థితి ఉందని మరికొన్ని సందర్భాల్లో ప్రాణాలు కోల్పోయే తీవ్రమైన పరిస్థితులు ఎదురవుతున్నాయని, అనేక కాలనీలలో లైట్లు వెలగక చీకట్లో ఎప్పుడు ఏ విషపురుగు కరుస్తుందని భయం గుప్పెట్లో ప్రాణాలు అర చేతిలో పెట్టుకొని బ్రతకాల్సిన పరిస్థితి ఉందని పేద ప్రజల ప్రాణాలు అంటే లెక్క లేకుండా ప్రజా సమస్యలపై నిరంతరం ప్రశ్నించే నాయకులను ప్రభుత్వ అధికారిక, ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమాజ అభివృద్ధి కోసం పాటుపడే జర్నలిస్ట్, ప్రజాసంఘాల నాయకులను అనుచితంగా మాట్లాడడం సరైన పద్ధతి కాదన్నారు

ప్రభుత్వ కార్యాలయాలలో పని నిమిత్తం వచ్చిన సాధారణ మధ్యతరగతి ప్రజలను గంటల తరబడి బయటనే నిలబెట్టి అధికార పార్టీ నాయకులను ఆఫీసుల్లో కూర్చోబెట్టడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు ప్రజాస్వామ్య దేశంలో ప్రజలే ప్రభువులు అన్న సిద్ధాంతానికి వ్యతిరేకంగా ప్రభుత్వ అధికారులను సైతం నాయకులు ఇబ్బందులకు గురి చేయడం సరైంది కాదన్నారు ఇప్పటికైనా మున్సిపల్ పరిధిలో తిష్టవేసిన ప్రజా సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు నిరసన కార్యక్రమంలో సిపిఐ, సిపిఎం నాయకులు ప్రదీప్,మధు,శ్రీకర్,ఫారుక్, ఖదీర్,శ్రీమన్నారాయణ,బాలు,గోవి,కార్తీక్, ప్రసాద్,మహమ్మద్,నాగసాంు,మధు, రామాంజనేయులు,ఖాజా హుస్సేన్,ఎస్ కే భాష, మద్దిలేటిస్వామి,నాగరాజు,వెంకటరమణ, టింగు తదితరులు పాల్గొన్నారు

# భక్తులకు, వాహన చోదకులకు, ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టండి.

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి, ఆగస్టు 29.**



అలిపిరి, రుయా పరిసర ప్రాంతాల్లో వాహన చోదకులకు, భక్తులకు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా తగు చర్యలు చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. ప్రజా పిర్యాదుల పరిష్కార వేదికలో వచ్చిన పిర్యాదులు మేరకు శుక్రవారం రుయా హాస్పిటల్ నుండి అలిపిరి, జూ పార్కు మార్గంలో పుట్ పాత్, రోడ్ల పైన ఉన్న తోపుడు బండ్లు, పసుపు - కుంకుమ వ్యాపారాలను అధికారులతో కలసి కమిషనర్ పరిశీలించారు. అక్కడ వ్యాపారం చేస్తున్న వారితో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అలిపిరి వద్ద తోపుడు బండ్లు, టిఫిన్ షాపులు, పసుపు - కుంకుమ అమ్మేవారు పుట్ పాత్ లు, రోడ్లు.పై వ్యాపారాలు చేయడం నడిచే వెళ్ళే వారు, వాహన చోదకులు ఇబ్బంది పడుతున్నారనే పిర్యాదులు వస్తున్నాయని అన్నారు. పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు, ట్రాఫిక్ పోలీసులు సమన్వయం చేసుకుని వ్యాపారం చేస్తున్న వారిని గుర్తించాలని అన్నారు. వ్యాపారస్థులకు ప్రత్యేకంగా వెండింగ్ జోన్ ఏర్పాటు చేసి అక్కడ వ్యాపారాలు చేసుకునేలా చేస్తే ట్రాఫిక్ ఇబ్బందులు ఉండవని అన్నారు. ఆదిశగా చర్యలు చేపట్టాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట డి.ఈ. మధు, ఏసిపి మధు, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, తదితరులు ఉన్నారు.

## శ్రీమతి బుట్టా రేణుక గారు, బుట్టా శివ నీలకంఠ వినాయకుల దర్శనం

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**







వినాయక చవితి సందర్భంగా ఎమ్మిగనూరు పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను శ్రీమతి బుట్టా రేణుక (ఎమ్మిగనూరు నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్),పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివ నీలకంఠ గారితో కలిసి దర్శించుకున్నారువారు ఎద్దుల మార్కెట్, శివ సర్కిల్, బుడగ జంగాల వీధి, రాఘవేంద్ర కాలనీ, %హామీ% కాలనీ, తిరుమలనగర్, మార్కెట్ యార్డ్, లక్ష్మణ్ టాకీస్ ప్రాంతం, మాచని సోమప్ప నగర్, %ఎదీూ జశీశ్రీశీఅఎ%, మిలిటరీ కాలనీ,తదితర ప్రాంతాలలో వినాయకులను పూజిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకున్నారుఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని, ఉత్సాహభరిత వాతావరణాన్ని సృష్టించారు. ప్రజలతో మమేకమై,వినాయకుని ఆశీస్సులతో ముందుకు సాగుదామని వారు పేర్కొన్నారు.

## శ్రీ ఓంకార్ వినాయక మండలి గణపతి మహెూత్సవం

**కర్నూలు జిల్లా, ఉత్తేజిత ప్రతినిధి**



ఎమ్మిగనూరు ఎమ్మిగనూరు పట్టణం, స్థానిక ఎస్ఎంటి కాలనీ 5 వ లైన్ నందు వెలసిన శ్రీ ఓంకార్ వినాయక మండలి ఏర్పాటు చేసిన గణేశునికి ఈరోజు జరుగు అన్నదాన కార్యక్రమానికి 26 కేజీల బియ్యం ప్యాకెట్ ను బహుకరించిన మల్లయోధుల మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు గడ్డం నాగేంద్ర
ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో లిఓంకార్ వినాయక మండలి గౌరవ అధ్యక్షులు శ్రీనివాసులు, అధ్యక్షులు బండ గణేష్ , ప్రధాన కార్యదర్శి శేఖర్, రాజు ,మాట్లాడుతూ స్థానిక ఎమ్మిగనూరు ఎస్ఎంటి కాలనీలో ఐదవ లైన్లో ప్రతి సంవత్సరం అంగరంగ వైభవంగా శ్రీ ఓంకార వినాయక మండలి తరపున వినాయకుని ఏర్పాటు చేస్తున్నాం, ఏర్పాటుకు గాను ఎంతో మంది దాతలు వారికి తగ్గట్టు సహాయం చేశారు . లిఅదేవిధంగా మలయోధుల మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు గడ్డం నాగేంద్ర గారు ప్రతి సంవత్సరం 26 కేజీల బియ్యం ప్యాకెట్ ని బహూకరిస్తున్నారు, శ్రీ ఓంకార్ వినాయక మండలి తరపున ఆయనకు మేము ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకుటున్నాం మల్లయోధులు మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు గడ్డం నాగేంద్ర మాట్లాడుతూ, లివిఘ్నేషుడు సర్వ విఘ్నాలకు ,సర్వ శుభాలకు ముందుండి నడిపించే ఆ వినాయకుడి ఆశీర్వచనాలు అందరికీ ఉండాలని సదా కోరుకుంటూ నా వంతుగా ఈ చిన్న సహాయాన్ని అందించాను. ఇలాగే ప్రతి సంవత్సరం వినాయకుడి యొక్క మహెూత్సవం జరగాలని మనస్పూర్తిగా కోరుకుంటూ ఆ వినాయకుని ఆశీస్సులు అందరికీ ఉండాలని కోరుకుంటున్నాను అని తెలియజేశారు.లిఈ కార్యక్రమంలో ధరణిధర్ ,రాజు, మల్లన్న, శివ, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



# గంగమ్మ ఒడికి చేరిన గణనాథులు

**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్**

సి.బెళగల్ మండలం వ్యాప్తంగా శుక్రవారం వినాయక చవితి వేడుకలు ప్రశాంతంగా ముగిశాయి. మూడు రోజులపాటు జరిగిన వినాయక చవితి వేడుకల్లో ఆయా గ్రామాల ప్రజలు తమ మొక్కులను చెల్లించుకున్నారు. వివిధ వేషధారణలో వెలసిన విగ్నేశ్వరులు భక్తులకు దర్శనమిచ్చారు. నిమజ్జనం సందర్భంగా సి.బెళగల్ మండల కేంద్రంలో సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. మూడవ రోజైన శు క్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించి, విఘ్నేశ్వరుడికి ధూప,దీప నైవేద్యాలను సమర్పించారు. పూజా కార్యక్రమాలు అనంతరం భక్తులు స్వామివారి ప్రసాదాన్ని వితరణ చేశారు. మండల వ్యాప్తంగా జరిగిన లడ్డూ వేలం పాట కార్యక్రమం పోటాపోటీగా నిర్వహించారు. బ్రాహ్మణ దొడ్డి గ్రామంలో స్వామివారి లడ్డువేలాన్ని బోయ మౌలాలి 36 వేల రూపాయలకు చేజిక్కించుకున్నారు. నిమజ్జనం సందర్భంగా భక్తులకు నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం నిమజ్జన వేడుకల్లో యువకులు, భక్తులు ప్రజలు రంగులు చల్లుకుంటూ డీజే పాటలకు కేరింతలు చేస్తూ నిమజ్జనం వేడుకలను సంతోషంగా నిర్వహించారు. నిమజ్జనం వేడుకలు పోలీస్ వారి హెచ్చరికలను , సూచనలను పాటిస్తూ, వినాయక చవితి కమిటీ సభ్యులు ప్రజలకు అవగాహన కల్పిస్తూ నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యాప్తంగా ఎలాంటి అవాంఛనీయ జరగకుండా ఎస్సై పరమేష్ నాయక్ తమ సిబ్బందితో కలిసి నిర్వహించారు.





# నిమజ్జనానికి తరలి వెళ్లిన గణనాధులు

**- గ్రామాలలో లంబోదరునికి వీడ్కోలు**


**- కరెంటు నవీన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం**


**నందికొట్కూరు ఉత్తేజిత ప్రతినిధి ఆగస్టు 29 -**


మండల పరిధిలోని వడ్డేమాన్, అల్లూరు బ్రాహ్మణ కొట్టుకూరు, కోనేటమ్మ పల్లె, కోళ్ల బావాపురం ,దామగట్ల, మల్యాల తదితర గ్రామాలలో వినాయకుడిని పురవీధుల గుండా ఊరేగిస్తూ అంగరంగ వైభవంగా యువకుల ఉత్సాహం కేరింతలతో బాజా భజంత్రీలు ,డ్రమ్స్ వాయిస్తూ హంగామా తో లంబోదరుడికి ఘనంగా వీడ్కోలు పలికారు. వినాయకుడికి ముందుగా ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు చేశారు. వడ్డెమాన్ గ్రామంలో వాల్మీకి యూత్ నాయకుడు కరెంట్ నవీన్ ఆధ్వర్యంలో గ్రామంలో మూడు రోజులపాటు అల్పాహారంతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వినాయకుని నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గ్రామీణ ప్రాంతాలలో బ్రాహ్మణ కొట్టుకూరు ఎస్సై తిరుపాల్ ఆధ్వర్యంలో భారీ పోలీస్ బందోబస్తు నిర్వహించారు.

# సోషల్ మీడియాకి అడిక్ట్ అయ్యారా..









సోషల్ మీడియాలో దీనిని చాలా మంది వాడతారు. దీంతో చాలా టైమ్ వేస్ట్ అవుతుంది. అయితే, ఈ అలవాటు నుంచి బయట పడాలంటే ఏం చేయాలో తెలుసుకోండి. సోషల్ మీడియా నుంచి బయటపడాలంటే ముందుగా అవసరం లేని యాప్స్ నుంచి వచ్చే నోటిఫికేషన్స్ ఆఫ్ చేయండి. అదే విధంగా ప్రతిరోజూ మీరు వాడే యాప్స్‌ని మాత్రమే ట్రాక్ చేసి వాటికి ఎంత టైమ్ కేటాయిస్తున్నామో చూసి దానిని బట్టి అందులోనుంచి బయటపడండి.

ప్రైవసీ సెట్టింగ్స్.. రెగ్యులర్‌గా కొన్ని నోటిఫికేషన్స్ వస్తాయి. అవన్నీ మనల్ని డిస్టర్బ్ చేస్తాయి. అలా కాకుండా ఉండాలంటే వాటన్నింటిని ప్రైవసీ సెట్టింగ్స్ చెక్ చేసి ఆ నోటిఫికేషన్స్ ఆఫ్ చేయండి. ఫోన్‌లోని సోషల్ మీడియా యాప్స్ అన్నింటిని ఫోల్డర్‌లోకి తీసుకుని హైడ్ చేయండి. దీంతో మనం వెంటనే వాటిని ఓపెన్ చేయం. ఈ 5 ఫాలో అయితే లైఫ్‌లో సక్సెస్ అవుతారు..?

ఎగ్జిట్ అవ్వడం.. సోషల్ మీడియాలో కొన్ని అవసరం లేని విషయాల గురించి కొంతమంది అదే పనిగా ఫార్వర్డ్ మెసేజ్‌లు చేస్తుంటారు. అలా మరీ ఇబ్బందిగా ఉంటే ఆ యాప్ నుంచి, గ్రూప్స్ నుంచి ఎగ్జిట్ అవ్వడం మంచిది. రోజుకి కొంత.. ఒకేసారి సోషల్ మీడియా నుంచి బయటపడడం కుదరదు. కాబట్టి, రోజుకి కొంత టైమ్ పెట్టుకుని ఆ టైమ్‌లో సోషల్ మీడియా బ్రౌజ్ చేయండి. దీని వల్ల సోషల్ మీడియా వాడిన ఫీలింగ్ కూడా ఉంటుంది. లాగ్ ఔట్.. అదే విధంగా, సోషల్ మీడియా అకౌంట్స్ నుంచి ఎగ్జిట్ అయ్యేటప్పుడు లాగ్ ఔట్ చేయడం మంచిది. ఇలా చేస్తే ఆ యాప్స్ నుంచి నోటిఫికేషన్స్ రావు.


# ఇంట్లో పూల చెట్లు పెంచితే కలిగే లాభాలు..











పూలు అంటే చాలా మందికి ఇష్టం. వీటిని ఇంట్లోనే పెంచడం వల్ల చాలా లాభాలు ఉన్నా యి. వీటిని చూస్తేనే ఎంతో ఆనందంగా ఉంటుంది. అయితే, వీటితో పాటు ఆరోగ్యానికి కూడా కొన్ని లాభాలు ఉన్నాయని అధ్యయ నాలు చెబుతున్నాయి. వాటి గురించి తెలుసుకోండి. అధ్యయనాల ప్రకారం ఇంట్లో పూల మొక్కలు ఉంటే ఒత్తిడిని తగ్గించుకోవచ్చు. వీటిని చూస్తూ వాటిని కలుపు తీయడం, చక్కగ పెంచడం వంటివన్నీ కూడా స్ట్రెస్ రిలీఫ్‌గా పనిచేస్తుందట. వీటి సువాసనల వల్ల మానసిక ప్రశాంతత ఉంటుంది. దీంతో పాటు నిద్రపోవడానికి కూడా హెల్ప్ అవుతాయి. ఇంట్లో పూలు మొక్కలు ఉంటే ఆ ఇల్లు ఎంత అందంగా కనిపిస్తుంది. కాబట్టి, ఇంట్లో ఈ మొక్కలు పెంచండి. చూడడానికి చాలా అందంగా ఉంటుంది. అదే విధంగా, ఆ మొక్కలకి పూలు పూచినప్పుడు మీరేదో సాధించినట్లుగా ఆనందాన్నిస్తుంది. గాలిని ప్యూరిఫై.. చుట్టూ ఉన్న గాలిని ప్యూరిఫై చేయడంలో ఈ మొక్కలు బాగా హెల్ప్ చేస్తాయి. ఇవి మంచి శ్వాసని కూడా అందిస్తాయి. దీంతో పాటు వాటిని మీరు చూసుకోవడం ఓ రకమైన రెస్పాన్సిబుల్‌గా ఫీల్ అవుతారు. పూలు ఉంటే ఆ చుట్టూ సీతాకోకచిలుకలు వస్తాయి. వాటిని చూడగానే చాలా అందంగా అనిపిస్తాయి. మనసు బాలేనప్పుడు ఇలాంటివి ఓ పాజిటివిటీని అందిస్తాయి. దీంతో పాటు.. మొక్కలు మీ చుట్టూ ఉండే వెదర్‌ని కూడా బ్యాలెన్స్‌గా ఉంచుతాయి. మరీ వేడిగానూ మరీ చల్లగానూ లేకుండా చేస్తాయి.

# చుండ్రు సమస్య తగ్గట్లేదా..?











చుండ్రు సమస్య కారణంగా చాలా మంది బాధపడుతుంటారు. కొన్ని టిప్స్ ఫాలో అయితే.. ఇంట్లో చుండ్రు సమస్యను దూరం చేసుకోవచ్చు.

చుండ్రు.. చాలామంది ఎదుర్కొనే సాధారణ సమస్య. అమ్మాయిలనే కాదు, అబ్బాయిలు కూడా ఈ సమస్య కారణంగా ఇబ్బంది పడుతుంటారు. వాతావరణంలో కలిగే మార్పులు, మన శరీరంలో హార్మోన్ల స్థాయుల్లో జరిగే మార్పులు, జుట్టును సరిగ్గా శుభ్రం చేసుకోకపోవడం, జుట్టు ఆరకముందే జడ వేసుకోవడం వంటి కారణాల వల్ల చుండ్రు ఏర్పడే అవకాశం ఉంది. చుండ్ర కారణంగా.. దురద, జుట్టు నిర్జీవంగా మారడం, జుట్టు విపరీతంగా రాలుతుంది. చుండ్రు సమస్యను చెక్ పెట్టడానికి కొన్ని చిట్కాలు సహాయపడతాయి అవేంటో ఈ స్టోరీలో చూద్దాం.?

టీ ట్రీ ఆయిల్..టీ ట్రీ ఆయిల్‌లో యాంటీ ఫంగల్ గుణాలు ఉన్నాయి. ఇవి చుండ్రుకు కారణమయ్యే.. ఫంగస్‌ను తొలగించడానికి తోడ్పడుతుంది. కొబ్బరి, ఆలివ్ ఆయిల్ వంటి క్యారియర్ ఆయిల్‌లో కొన్ని చుక్కల టీ ట్రీ ఆయిల్ మిక్స్ చేసి, దీన్ని తలకు అప్లై చేయండి. దీన్ని గంట పాటు ఆరనిచ్చి.. తేలికపాటి షాంపూతో తలస్నానం చేయండి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే.. చుండ్రు సమస్యకు చెక్ పడుతుంది.

యాపిల్ సైడర్ వెనిగర్.. యాపిల్ సైడర్ వెనిగర్ స్కాల్ప్‌ని సమతుల్యం చేస్తుంది. ఇది చుండ్రు పెరుగుదలకు దోహదపడే.. ఈస్ట్ పెరుగుదలను తగ్గిస్తుంది. ఆపిల్ సైడర్ వెనిగర్, నీళ్లను సమాన భాగాలుగా తీసుకుని మిక్స్ చేయండి. దీన్ని తలకు అప్లై చేయండి. దీన్ని 15 నుంచి 20 నిమిషాల పాటు ఆరనిచ్చే.. తలస్నానం చేయండి. ఇలా వారానికి రెండుసార్లు రిపీట్ చేస్తే.. చుండ్రు సమస్య దూరం అవుతుంది.

కలబంద.. కలబందలో సీథింగ్, యాంటీఇన్ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. ఇవి చుండ్రు వల్ల కలిగే దురద, పొట్టును తగ్గించడానికి తోడ్పడతాయి. తాజా కలబదం గుజ్జును తలకు అప్లై చేసి సున్నితంగా మసాజ్ చేయండి. దీన్ని 30 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వాత సున్నితమైన షాంపూతో తలస్నానం చేయండి. ఇలా వారానికి రెండుసార్లు చేస్తే.. చుండ్రు సమస్య దూరం అవుతుంది.


పెరుగు, నిమ్మరసంతో.. చుండ్రు సమస్యను తగ్గించడానికి పెరుగు, నిమ్మరసం ఎఫెక్టివ్‌గా పనిచేస్తాయి. ఇందుకోసం నాలుగు టేబుల్‌స్పూన్ల హెన్నా పొడిలో రెండు టేబుల్‌స్పూన్ల నిమ్మరసం వేసి కలపాలి. ఆపై ఆ మిశ్రమంలో పెరుగు వేస్తూ పేస్ట్ అయ్యేంత వరకు ఉండలు లేకుండా మృదువుగా కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని జుట్టు కుదుళ్ల నుంచి చివర్ల వరకు అప్లై చేసుకొని అరగంట పాటు ఉంచుకోవాలి. ఇప్పుడు గాఢత తక్కువగా ఉండే షాంపూతో తలస్నానం చేస్తే సరిపోతుంది. ఇలా వారానికి ఒకసారి చేస్తే.. చుండ్రు సమస్య దూరం అవుతుంది.

కొబ్బరి నూనె.. కొబ్బరి నూనె స్కాల్ప్‌కు తేమనందిస్తుంది. కొబ్బరి నూనె మాడును తేమగా ఉంచుతుంది, ఈస్ట్ పెరుగుదలను నివారిస్తుంది, చివరికి చుండ్రు సమస్యను తగ్గిస్తుంది. కొబ్బరి నూనెను డబుల్ బాయిల్ మెథడ్‌లో వేడి చేసి.. తలకు మసాజ్ చేయండి. రాత్రంతా అలాగే ఉంచి, మరుసటి రోజు ఉదయం మైల్డ్ షాంపూతో తలస్నానం చేయండి.

వేప నూనె.. వేప నూనెలో యాంటీ ఫంగల్, యాంటీ బాక్టీరియల్ గుణాలు ఉన్నాయి. ఇవి చుండ్రుకు కారణం అయ్యే.. ఫంగస్‌ను తొలగిస్తాయి. కొబ్బరి నూనె, బాదం నూనె వంటి క్యారియర్ ఆయిల్‌లో.. కొన్ని చుక్కల వేప నూనె మిక్స్ చేసి తలకు అప్లై చేసి మసాజ్ చేయండి. దీన్ని గంటపాటు అలానే ఉంచి.. తేలికపాటి షాంపూతో తలస్నానం చేయండి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే.. చుండ్ర సమస్య దూరం అవుతుంది. ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. అందం, ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.

# ఫిట్‌నెస్ మెరుగుపడితే..

## ప్రోస్టేట్ క్యాన్సర్ రిస్క్ తగ్గుతుందా..



పురుషులు.. వార్షిక కార్డియోస్పిరేటరీ ఫిట్‌నెస్‌ను మూడు శాతం లేదా అంతకంటే ఎక్కువ పెంచితే.. ప్రోస్టేట్ క్యాన్సర్ ముప్పును దాదాపు 35 శాతం తగ్గించవచ్చని ఓ తాజా అధ్యయనం స్పష్టం చేసింది. ప్రోస్టేట్ క్యాన్సర్ పురుషులలో వచ్చే రెండవ అత్యంత సాధారణ క్యాన్సర్. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం, 2020లో 10 మిలియన్ల మంది ప్రజలు ప్రోస్టేట్ క్యాన్సర్ కారణంగా మరణించారు. అదే ఏడాది, ప్రపంచవ్యాప్తంగా 1.41 మిలియన్ల మంది వ్యక్తులు ప్రోస్టేట్ క్యాన్సర్‌తో బాధపడుతున్నారని అంచనా. ఇది ప్రపంచంలో నాల్గవ అత్యంత సాధారణ క్యాన్సర్‌గా గుర్తించారు.ప్రోస్టేట్ గ్రంధి వాల్‌నట్ సైజ్‌లో ఉంటుంది. పురుషులలో పునరుత్పత్తికి ప్రోస్టేట్ గ్రంథే కీలకం. టెస్టిస్ స్పెర్మ్ ఉత్పత్తి చేస్తే.. అవి తేలికగా ఈదుతూ వెళ్లేందుకు అవసరమైన లిక్విడ్ ప్రోస్టేట్ గ్రంథి ఉత్పత్తి చేస్తుంది. స్పెర్మ్.. ఎగ్ దగ్గరకు వెళ్లే వరకు అవి చనిపోకుండా ప్రోటీన్లూ, ఎంజైములూ, గ్లూకోజూ, కాస్తంత కొవ్వుల సాయంతో ఈ లిక్విడ్ రక్షిస్తుంది. ప్రోస్టేట్ గ్రంధిలోని కణాలు నియంత్రణలో లేనప్పుడు ప్రోస్టేట్ క్యాన్సర్ వచ్చే అవకాశం ఉంది. మేయో క్లినిక్ ప్రకారం, ప్రోస్టేట్‌లోని కణాల్లో మార్పులు జరిగినప్పుడు ఇది వచ్చే అవకాశం ఉంది. ఇలా అసాధారణంగా పేరుకుపోయిన కణాలు కణితిని ఏర్పరుస్తాయి, ఇది మొదట సమీపంలోని కణజాలంపై దాడి చేస్తుంది.

అధ్యయనం ఏమి చెబుతోంది.. బ్రిటిష్ జర్నల్ ఆఫ్ స్పోర్ట్స్ మెడిసిన్ జర్నల్‌లో ప్రచురించిన ఈ అధ్యయనం ప్రకారం, పురుషులు తమ ఫిట్‌నెస్ స్థాయిని మెరుగుపరచుకోవడానికి ప్రయత్నిస్తే.. ప్రోస్టేట్ క్యాన్సర్ వచ్చే ముప్పు తగ్గుతుంది. ప్రతి ఏడాది 3 శాతం కార్డియోస్పిరేటరీ ఫిట్‌నెస్‌ను పెంచితే.. ప్రోస్టేట్ క్యాన్సర్ ముప్పు 35 శాతం తగ్గుతుందని ఈ అధ్యయనం పేర్కొంది. అధ్యయనం కోసం, పరిశోధకులు శారీరక శ్రమ, జీవనశైలి, ఆరోగ్యం, శరీర ద్రవ్యరాశి, ఎత్తు.. కనీసం రెండు కార్డియోస్పిరేటరీ ఫిట్‌నెస్ పరీక్షల ఫలితాలను పరిశీలించారు. మొత్తం 181,673 మందిలో.. 57, 652 మంది మగవారిలో సైక్లింగ్ చేస్తుండగా పరిశీలించారు. ఇది తీవ్రమైన వ్యాయామం చేసేటప్పుడు వారు ఎంత ఆక్సిజన్‌ను ఉపయోగించారో నిర్ణయించడంలో సహాయపడింది. వారు ఆక్సిజన్‌ను ఎక్కువగా ఉపయోగించినట్లయితే, వారు మెరుగైన ఫిట్‌నెస్ స్థాయిలను కలిగి ఉన్నారని అర్థం. ఈ ఫలితాలను ప్రోస్టేట్ క్యాన్సర్ వచ్చిన పురుషులతో పరిశీలించారు.

సగటున 7 సంవత్సరాల కాలంలో, 592 మంది పురుషులు (మొత్తం నమూనాలో 1 శాతం) ప్రోస్టేట్ క్యాన్సర్‌తో బాధపడుతున్నారని, 46 (0.08 శాతం) వారు వ్యాధితో మరణించారని అధ్యయనం కనుగొంది. కార్డియోస్పిరేటరీ ఫిట్‌నెస్ పెరిగిందా, స్థిరంగా ఉందా లేదా పడిపోయిందా అనే దాని ప్రకారం పాల్గొనేవారిని వర్గీకరించినప్పుడు, ఫిట్‌నెస్ క్షీణించిన వారి కంటే సంవత్సరానికి 3 శాతం లేదా అంతకంటే ఎక్కువ ఫిట్‌నెస్ మెరుగుపడిన వారికి ప్రోస్టేట్ క్యాన్సర్ వచ్చే అవకాశం 35 శాతం తక్కువగా ఉంటుందని అధ్యయనం గుర్తించింది. అయితే, ఇది కేవలం పరిశీలనాత్మక అధ్యయనం మాత్రమేనని, కారణ కారకాలను స్థాపించలేమని, ఒక వ్యక్తి కార్డియోస్పిరేటరీ ఫిట్‌నెస్, క్యాన్సర్ ప్రమాదం రెండింటిలోనూ జన్యుపరమైన అంశాలు ప్రధాన పాత్ర పోషిస్తాయని పరిశోధకులు తెలిపారు.

గమనిక: ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే.

# వెల్లుల్లిని ఇలా తింటే కొలెస్ట్రాల్ తగ్గి చాలా సమస్యలు దూరం..











వెల్లుల్లి ఆరోగ్యానికి చాలా మంచిది. దీనిని కాల్చి తింటే మరీ మంచిది. గ్యాస్ట్రిక్ సమస్యల్ని దూరం చేయడంలో కూడా ఇది హెల్ప్ చేస్తుంది. పెళ్లి ఎప్పుడవుతుంది? ప్రేమ వివాహమా లేదా పెద్దలు కుదిర్చినదా?? దాంపత్య జీవితం ఎలా ఉంటుంది?? జ్యోతిష్కుడుని అడిగి తెలుసుకోండి. ఎన్నో అద్భుత ఔషధ గుణాలున్న వెల్లుల్లి తినడం అంటే అందరికీ ఇష్టం ఉండదు. ఘాటుగా ఉండే ఈ వెల్లుల్లి ఎన్నో బెనిఫిట్స్‌ని అందిస్తుంది. దీనిని తీసుకోవడం వల్ల సీజనల్ సమస్యలు కూడా దూరమవుతాయి. మరీ ముఖ్యంగా దీనిని కాల్చి తింటే మరీ మంచిది. పూర్తి వివరాలు తెలుసుకోండి.

ఎలా కాల్చాలి.. వెల్లుల్లిని కాల్చడానికి ఓవెన్, గ్యాస్ వాడొచ్చు. వెల్లుల్లి పై భాగాన్ని కొద్దిగా కట్ చేయండి. దీనిపై ఆలివ్ ఆయిల్ వేసి ఉప్పు, నల్లమిరియాల పొడి జల్లి తక్కువ మంటపై కాల్చి తినండి. ఇలా రెండు నుంచి 3 రెబ్బలు తినడం మంచిది. దీని వల్ల కలిగే లాభాలు ఏంటంటే..

గుండె ఆరోగ్యం.. హైబీపి కారణంగా ఎక్కువగా గుండె సమస్యలు, స్ట్రోక్స్ వంటివి వస్తాయి. అలా కాకుండా ఉండాలంటే ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం గుండె ఆరోగ్యంగా ఉండేందుకు హైబీపిని కంట్రోల్ చేయాలి. వెల్లుల్లిలోని ప్రత్యేక గుణాలు హైబీపిని కంట్రోల్ చేసి గుండెని ఆరోగ్యంగా ఉంచుతాయి.

చెడు కొలెస్ట్రాల్ దూరం.. వెల్లుల్లి జీర్ణమయ్యాక దాని భాగంలో రక్తంలో కరిగిపోతాయి. వీటికి చెడు కొలెస్ట్రాల్‌ని కరిగించే శక్తి ఉంటుంది. దీనిని తీసుకోవడం కొలెస్ట్రాల్ వచ్చే సమస్యలు కూడా దూరమవుతాయి.

జలుబు, దగ్గు దూరం.. వెల్లుల్లిలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ ఆక్సిడెంట్ గుణాలు ఎక్కువగా ఉంటాయి. దీని వల్ల ఇమ్యూనిటీ బలంగా మారుతుంది. కొన్ని ఆరోగ్య సమస్యలకి కారణమయ్యే బ్యాక్టీరియా, వైరస్‌తో పోరాడతాయి. దీంతో దగ్గు, జలుబు వంటి సమస్యలు దూరమవుతాయి.

జీవన నాణ్యత పెరగడం.. కొన్ని చైనీస్ అధ్యయనాల ప్రకారం వెల్లుల్లి తినేవారు, తినని వారి కంటే ఎక్కువ కాలం జీవిస్తారని తేలింది. దీంతో పాటు వృద్ధాప్య లక్షణాలు కూడా దూరమవుతుంది.

డీటాక్స్.. శరీరాన్ని డీటాక్స్ చేయడంలో ఈ వెల్లుల్లి బాగా పనిచేస్తుంది. రెగ్యులర్‌గా తినడం వల్ల అల్జీమర్స్, డిమోన్షియా వంటి సమస్యలు దూరమవుతాయి. అథ్లెట్ల పనితీరు కూడా మెరుగ్గా మారుతుంది. ఎముకలు బలంగా మారతాయి.

# అల్లం టీ రోజూ తాగితే..

## ఈ ప్రయోజనాలు మీ సొంతం..!





మన వంటింట్లో ఉన్న గొప్ప ఔషధా లల్లో అల్లం కూడా ఒకటి. దీన్ని మనం వంటల్లో ఎక్కువగా వినిగిస్తూ ఉంటారు. అల్లాన్ని వంటల్లోనే కాదు.. సంప్రదాయ ఔషధాల తయారీలోనూ వాడుతుంటారు. అల్లంలోని పోషకాలు, ఔషధ గుణాలు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని నిపుణులు అంటున్నారు. అల్లంలో ఉండే జింజెరోల్, షోగోల్, జింజెరోన్ వంటి బయోయాక్టివ్ సమ్మేళనాలు.. శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్స్‌గా పనిచేస్తాయి. అల్లంలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్ గుణాలు మెండుగా ఉంటాయి. అల్లంలో కార్బోహైడ్రేట్లు, ఫైబర్, విటమిన్ బీ3, బీ6, సీ, ఐరన్, పొటాషియం, మెగ్నీషియం, ఫాస్పరస్, జింక్, ఫొలేట్, నియాసిన్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. అల్లం టీ తరచు తీసుకుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని నిపుణులు అంటున్నారు. అవంటో ఈ స్టోరీలో చూద్దాం. యాంటీఇన్ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి..

అల్లం టీలో ఉండే జింజెరాల్‌కు శక్తివంతమైన యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. తరచు అల్లం టీ తీసుకుంటే.. శరీరంలో ఇన్ఫ్లమేషన్, మంట, వాపును తగ్గిస్తుంది. అల్లం అర్థరైటిస్, కండరాల నొప్పి వంటి సమస్యల నుంచి ఉపశమనం ఇవ్వడానికి సహాయపడుతుంది. ఇది గుండె సమస్యలు, క్యాన్సర్, డయాబెటిస్ వంటి దీర్ఘకాలిక అనారోగ్యాల ముప్పును తగ్గిస్తుంది. జీర్ణక్రియకు తోడ్పడుతుంది.. అల్లం టీ తరచు తీసుకుంటే.. జీర్ణక్రియ మెరుగ్గా పనిచేస్తుంది. అల్లం టీ జీర్ణ ఎంజైమ్‌ల ఉత్పత్తిని పెంచుతుంది, జీర్ణవ్యవస్థ ద్వారా ఆహారం కదలికను వేగవంతం చేస్తుంది. అల్లంలోని సమ్మేళనాలు జీర్ణక్రియను ప్రేరేపించి.. అజీర్ణం, ఉబ్బరం, వికారం వంటి జీర్ణ సమస్యల నుంచి ఉపశమనం ఇవ్వడానికి సహాయపడతాయి.

ఇమ్యూనిటీ బూస్ట్ చేస్తుంది.. అల్లం టీ యాంటీఆక్సిడెంట్లతో నిండి ఉంటుంది. దీనిలోని శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు.. శరీరంలోని హానికరమైన ఫ్రీ రాడికల్స్‌తో పోరాడతాయి. తద్వారా రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి, ఇన్ఫెక్షన్ల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. అల్లం టీ తరచు తాగితే.. జలుబు, దగ్గు, ఫ్లూ వంటి ఇన్ఫెక్షన్ల ముప్పు తగ్గుతుంది. అల్లం నెలసరి సమయంలోని లక్షణాలను తగ్గించడానికి తోడ్పడుతుంది. అల్లంలోని యాంటీఇన్ఫ్లమేటరీ గుణాలు.. కడుపు నొప్పి, తిమ్మిరి వంటి సమస్యలను తగ్గించడానికి తోడ్పడతాయి. మీరు నెలసరి సమయంలో ఇబ్బం దులు ఎదుర్కొంటుంటే.. అల్లం టీ తాగితే, ఉపశమనం లభిస్తుంది. అల్లం టీ మోషన్ సిక్‌నెస్, గర్భధారణ సమయంలో మార్నింగ్ సిక్‌నెస్, కీమోథెరపీ-ప్రేరిత వికారం వంటి వాటిని తగ్గించడానికి తోడ్పడుతుంది. అల్లంలోని సమ్మేళనాలు.. కడుపుని శాంతపరచి.. చంచలమైన భావాలను తగ్గిస్తుంది. బరువు కంట్రో ల్‌లో ఉంటుంది.. అల్లం టీ తరచు తీసుకుంటే.. బరువు కంట్రో ల్‌లో ఉంటుందని నిపుణులు అంటున్నారు. అల్లంలోని సమ్మేళ నాలు జీవక్రియను మెరుగుపరుస్తా యి, ఆకలిని కంట్రోల్‌లో ఉంచడానికి సహాయపడతాయి, ఆకలి భావాలను తగ్గిస్తాయి. బరువు తగ్గాలనుకునేవారు, వెయిట్ కంట్రోల్‌లో ఉంచుకోవాలను కునేవారు అల్లం టీ కచ్చితంగా తాగాలని సూచిస్తున్నారు.

# మొత్తానికి 'అల్లూరి సీతారామరాజు' పేరు పెట్టారు..



**విశాఖపట్నం:** జనసేన పార్టీ బలోపేతం కోసం విశాఖపట్నంలో మూడు రోజుల పాటు 'సేనతో సేనాని' సమావేశాలు జరుగుతున్నాయి. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రాల నుంచి నేతలు, కార్యకర్తలు హాజరవుతున్నారు. పార్టీ భవిష్యత్ కార్యాచరణ, సంక్షేమ కార్యక్రమాలపై చర్చిస్తారు. ప్రతి నియోజకవర్గం నుండి సభ్యులను ఎంపిక చేసి, వారితో పవన్ కళ్యాణ్ మాట్లాడతారు. చివరి రోజు భారీ బహిరంగ సభలో పవన్ కళ్యాణ్ ప్రసంగిస్తారు.

జనసేన పార్టీ బలోపేతంపై ఫోకస్ పెట్టింది.. జనసేన పార్టీని మరింత ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు, భవిష్యత్ కార్యాచరణను రూపొందించుకునేందుకు సిద్ధమైంది. ఈ మేరకు నేటి నుంచి విశాఖపట్నం వేదికగా మూడు రోజుల పాటు జనసేన పార్టీ విస్తృత స్థాయి సమావేశాలు నిర్వహిస్తున్నారు. " సేనతో సేనాని " పేరుతో చేపట్టే ఈ కార్యక్రమాలకు జనసేన పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ హాజరవుతున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి ప్రజా ప్రతినిధులు, నేతలు, కార్యకర్తలు హాజరు కానున్నారు. పవన్ కళ్యాణ్ మూడు రోజులు విశాఖలోనే ఉంటారు. కార్యకర్తలు, ముఖ్య నాయకులతో సమావేశమవుతారు. ఈ సమావేశాల కోసం పార్టీ నాయకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. జనసేన పార్టీ కార్యకర్తలతో, ప్రజలతో మరింత దగ్గరగా ఉండాలని లక్ష్యంగా పెట్టుకుంది.

ఈ మేరకు ఈ 'సేనతో సేనాని' సభకు మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు ప్రాంగణంగా నామకరణం చేశారు పవన్ కళ్యాణ్. ఐదు ప్రధాన ద్వారాలకు ఉత్తరాంధ్ర మహనీయుల పేర్లు పెట్టారు. జనసేన పార్టీ ఎల్లప్పుడు జాతీయ నాయకులను, మహనీయుల ను స్మరించుకుంటుందని ఆ పార్టీ నేతలు తెలిపారు. జనసేన పార్టీ సమావేశాల్లో కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాల గురించి చర్చిస్తారు. 29వ తేదీన ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం నుండి 10 మంది పార్టీ సభ్యులను ఎంపిక చేస్తారు. వారితో పవన్ కళ్యాణ్ వివిధ అంశాలపై మాట్లాడతారు. ఆ రోజు రాత్రి ఉత్తరాంధ్ర సంస్కృతిని ప్రతిబింబించే సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయి. 30వ తేదీన ఇందిరా గాంధీ ప్రియదర్శిని స్టేడియంలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేశారు. మున్సిపల్ స్టేడియం, బీచ్ రోడ్డులోని వైఎంసీఏ హాల్‌లో సమావేశాల ఏర్పాట్లు చేస్తున్నారు.

ఇవాళ (ఆగస్టు 28న) తొలిరోజు జనసేన పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలతో అధినేత పవన్ కళ్యాణ్ సమావేశం అవుతారు. ఈ నెల 29 (శుక్రవారం) 25 పార్లమెంటరీ నియోజకవర్గాల నుంచి వచ్చే క్రియాశీలక కార్యకర్తలు, వివిధ వర్గాల ప్రతినిధులతో ప్రత్యేకంగా భేటీ అవుతారు పవన్ కళ్యాణ్. ఈ నెల 30న అల్లూరి సీతారామరాజు ప్రాంగణం (ఇందిరా ప్రియదర్శని మున్సిపల్ స్టేడియం) నుంచి పవన్ కళ్యాణ్ సందేశం (ప్రసంగం) ఉంటుంది. విశాఖపట్నంలో చేపట్టిన సేనతో సేనాని సమావేశాలతో జనసేన పార్టీకి రెట్టింపు బలం పెరుగుతుందన్నారు జనసేన పార్టీ నేతలు. భవిష్యత్తు ప్రణాళికను రూపొందించుకోవడానికి విస్తృతస్థాయి సమావేశాలు ఉపయోగపడతాయన్నారు. ఉత్తరాంధ్రపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు అమితమైన ప్రేమ ఉందని.. కార్యకర్తల అభిప్రాయాలు తెలుసుకొని వ్యూహం రూపొందించడం పవన్ కళ్యాణ్ ప్రత్యేకత అన్నారు. రాష్ట్ర క్షేమం కోసం సుస్థిర పాలన ఉండాలని కోరుకున్న నాయకుడు జనసేనాని పవన్ కళ్యాణ్ అన్నారు.

## మెగా డీఎస్సీలో ఉద్యోగం సాధించిన యువతి..

### అంతలోనే విషాదం

**ఆంధ్రప్రదేశ్:** ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనేది ప్రతీ ఒక్కరి కల. అందుకోసం కష్టపడి చదివి.. పోటీ పరీక్షల్లో లక్షల మందితో పోటీ పడి అందులో విజయం సాధిస్తేనే ఉద్యోగం దక్కుతుంది. అయితే ఎంత కష్టపడినా, ఎంత చదివినా.. ప్రభుత్వ ఉద్యోగం రావాలంటే మాత్రం చాలా కష్టమే. ఓ వైపు ప్రైవేటు ఉద్యోగాలు చేస్తూ.. ప్రభుత్వ ఉద్యోగం కోసం వాటిని పక్కకు పెట్టి.. చాలీచాలని నిద్ర పోయి.. అహోరాత్రులు శ్రమించి.. గవర్నమెంట్ జాబ్ కొట్టిన వాళ్లు ఉన్నారు. అలాంటి వాళ్ల కథలు విన్నపుడు.. చాలా మంది ప్రభావితమై.. ఆ వైపు పయనిస్తారు. అలాగే ఓ యువతి.. తన చిరకాల కల అయిన ప్రభుత్వ ఉపాధ్యాయురాలిగా.. సెలెక్ట్ అయింది. ఇక చివరికి ఉద్యోగంలో చేరే సమయంలో అనుకోని విషాదం చోటు చేసుకుంది. క్యాన్సర్‌తో పోరాడుతూ.. ఆ యువతి ఉద్యోగంలో చేరకముందే ప్రాణాలు కోల్పోయింది. ఆంధ్రప్రదేశ్‌లోని అల్లూరి సీతారామరాజు జిల్లాలో జరిగింది.



ఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 16 వేలకుపైగా ఖాళీలతో మెగా డీఎస్సీని ప్రకటించి.. ఉద్యోగాలను భర్తీ చేసిన సంగతి తెలిసిందే. ఇటీవలె మెరిట్ లిస్ట్‌ను ప్రకటించి.. ఎంపికైన వారిని సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు కూడా పిలిచింది. ఈ క్రమంలోనే అల్లూరి సీతారామరాజు జిల్లా జి.మాడుగులలోని గాంధీనగర్ ప్రాంతానికి చెందిన ఎం.నాగజ్యోతి అనే యువతి.. మెగా డీఎస్సీలో 74.40 మార్కులు సాధించింది. ఇక ఆ మార్కులతో టీచర్ ఉద్యోగానికి అర్హురాలు అయినప్పటికీ.. ఆమె ఉద్యోగంలో చేరలేకపోయింది. నాగజ్యోతి గత కొంతకాలంగా బోన్ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతోంది. ఈ క్రమంలోనే ఇటీవల ఆమె పరిస్థితి విషమించడంతో.. కుటుంబ సభ్యులు విశాఖలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. ఇక పరిస్థితి పూర్తిగా చేజారడంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూనే ప్రాణాలు విడిచింది. అయితే కొన్ని రోజుల క్రితమే నాగజ్యోతి తండ్రి.. అనారోగ్యంతో మృతి చెందాడు. కొన్ని రోజుల వ్యవధిలోనే నాగజ్యోతి ఇంట్లో రెండు విషాద ఘటనలు చోటు చేసుకోవడంతో.. జి.మాడుగులలో విషాదఛాయలు అలుముకున్నాయి. మెగా డీఎస్సీలో మంచి మార్కులు రావడంతో.. ఇక తనకు టీచర్ ఉద్యోగం ఖాయమని.. ఆ ఉద్యోగంతో తన కుటుంబానికి అండగా నిలుద్దామనుకున్న నాగజ్యోతి కలల కల్లలు అయ్యాయి. దీంతో ఆ కుటుంబం ఇప్పుడు మరో పెద్ద దిక్కును కోల్పోయినట్లయింది. అల్లూరి జిల్లాలోని ఏజెన్సీల్లో ఉండే గిరిజన విద్యార్థులకు మంచి విద్యను అందించి.. వారి కుటుంబాల్లో వెలుగులు నింపుదామని భావించిన నాగజ్యోతి ఆశ ఆవిరి అయింది.

## 14 నెలలైంది, మేం గుర్తులేమా..

**ఆంధ్రప్రదేశ్:** డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌పై సుగాలి ప్రీతి తల్లి పార్వతి తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రీతి హత్య కేసులో న్యాయం చేస్తానని హామీ ఇచ్చి విస్మరించారని ఆవేదన వ్యక్తం చేశారు. జనసేన కార్యాలయం వద్ద ఆమరణ నిరాహార దీక్షకు సిద్ధమని ప్రకటించారు. తన కూతురికి న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తానని, అవసరమైతే గవర్నర్‌ను కూడా కలుస్తానని ఆమె స్పష్టం చేశారు. ఈ కేసును సీబీఐకి అప్పగించాలని డిమాండ్ చేశారు.

పవన్ కళ్యాణ్ మొదటి సంతకం సుగాలి ప్రీతి ఫైల్?పై చేస్తామని చెప్పారని.. 14 నెలలైనా ఒక్క మాట కూడా మాట్లాడలేదన్నారు. విజయవాడలో సుగాలి ప్రీతి తల్లి పార్వతి మీడియాతో మాట్లాడారు. తన కూతురికి న్యాయం చేయలేకపోతున్నానని.. జనసేన పార్టీ కార్యాలయం దగ్గర ఆమరణ నిరాహార దీక్ష చేస్తానని.. ఖైదీ శ్రీకాంత్ పెరోల్?పై ఉన్న శ్రద్ధ ప్రీతి విషయంలో లేదన్నారు. గిరిజనులు ఓట్ల కోసమే పనికొస్తారా?.. సుగాలి ప్రీతికి జరిగిన అన్యాయంపై డిజిటల్ క్యాంపెయిన్ చేస్తామన్నారు. సుగాలి ప్రీతి మృతిపై సీబీఐ విచారణ చేయించాలని డిమాండ్ చేశారు.

పదే, పదే రెడ్‌బుక్ పేరు చెబుతున్నారని.. ఆ రెడ్ బుక్‌లో సుగాలి ప్రీతి హంతకుల పేర్లు ఉన్నాయా అని ప్రశ్నించారు పార్వతి. పవన్ కళ్యాణ్ ప్రతిపక్షంలో ఉన్న సమయంలో ప్రీతి పేరు గుర్తుందని.. అధికారంలోకి వచ్చిన తర్వాత ఎందుకు గుర్తుకు రావడం లేదన్నారు. తన కూతురిపై దారుణంగా అత్యాచారం చేసి హత్య చేస్తే.. ఎనిమిదేళ్లుగా న్యాయం జరగలేదన్నారు. పవన్ కళ్యాణ్ న్యాయం చేస్తామని చెప్పి.. ఇప్పటి వరకు ఆ కేసును పట్టించుకోలేదన్నారు. తన కూతురికి న్యాయం చేయమని ఎనిమిదేళ్లుగా పోరాటం చేస్తున్నానన్నారు. ఎన్నికలకు ముందు పవన్ కళ్యాణ్ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరారు. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో సుగాలి ప్రీతి హత్యకేసుపై చర్చ జరగాలని కోరారు పార్వతి. కేంద్రంపై ఒత్తిడి చేసి ఈ కేసును సీబీఐకి అప్పగించాలని డిమాండ్ చేశారు. సేనతో సేనాని పేరుతో కార్యక్రమం నిర్వహిస్తున్నారని.. కానీ తన కూతురికి మాత్రం న్యాయం చేయడం లేదన్నారు. ఖైదీ శ్రీకాంత్‌కు పెరోల్‌పై ఉన్న శ్రద్ధ తన కూతురి కేసుపై లేదా అన్నారు. ఎమ్మెల్సీ అనంతబాబు కేసులో ఉన్న ఆసక్తి సుగాలి ప్రీతి విషయంలో లేదా అన్నారు. తన కూతురికి ఎందుకు న్యాయం చేయడం లేదో చెప్పాలని డిమాండ్ చేశారు. త్వరలోనే గవర్నర్ అపాయింట్‌మెంట్ తీసుకుం టానని.. సుగాలి ప్రీతి



కేసు గురించి, జరిగిన అన్యాయాన్ని తెలియజేస్తానంటున్నారు పార్వతి. ఎనిమిదేళ్లుగా పోరాటం చేస్తున్నా కనీసం స్పందిం చడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

2017 ఆగస్టు 13న కర్నూలులోని ఓ ప్రైవేట్ స్కూల్‌లో తొమ్మిదో తరగతి విద్యార్థిని సుగాలి ప్రీతి అనుమానాస్పద స్థితిలో చనిపోయారు. ఈ కేసు అప్పట్లో రాష్ట్రంలో సంచలనంగా మారింది. ప్రీతిది ఆత్మహత్య కాదు.. హత్య అని ఆరోపించారు. ప్రీతి శరీరంపై గాయాల ఉన్నాయని.. ఆత్మహత్యగా చిత్రీకరించే ప్రయత్నం చేశారన్నారు. ఆ సమయం లో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టారు. అప్పటి నుంచి ప్రీతి తల్లి పార్వతి తన బిడ్డకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

## గణపతి చుట్టూ మూషికం ప్రదక్షిణలు..

**జంగారెడ్డిగూడెం:** తెలుగు రాష్ట్రాల్లో వినాయక చవితి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. వాడ, వాడలా గణపయ్య పూజలు అందుకుంటున్నాడు. అయితే వినాయకచవితి రోజు ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెంలో ఒక వింత సంఘటన జరిగింది. వినాయకుడి దగ్గర ఒక ఎలుక రెండు గంటలపాటు గడిపింది.. అక్కడే విన్యాసాలు చేసింది. జంగారెడ్డిగూడెంలోని కోర్టు సమీపంలో ఒక వ్యక్తి వినాయక చవితికి పసుపుతో చేసిన వినాయకుడిని ఇంట్లో ప్రతిష్టించి పూజలు చేశారు. కొద్దిసేపటి తర్వాత ఒక ఎలుక ఆ పసుపు వినాయకుడి దగ్గరకు వచ్చింది. దాదాపు రెండు గంటల పాటూ అక్కడే ఉంది.. వినాయకుడి మీదకు ఎక్కుతూ, దిగుతూ ఆడుకుంది.. చుట్టూ తిరుగుతూ ప్రదక్షిణ చేస్తూ కనిపించింది. మూషికం ఇలా వినాయకుడి దగ్గర తిరుగుతోందని తెలిసి స్థానికులు అక్కడికి క్యూ కట్టారు.

వినాయక చవితి రోజున వినాయకుడి దగ్గరకు ఎలుక రావడం మంచిదని వారంతా భావించారు. "ఇదంతా వినాయకుడి మహిమ" అంటూ చర్చించుకున్నారు. భక్తులు దైవ అనుగ్రహంగా భావించారు. కొంతమంది దానికి హారతులు ఇచ్చి, ప్రసాదం పెట్టి, నీళ్లు పోసి




పూజలు చేశారు. పురాణాల ప్రకారం ఎలుక అహంకారానికి, లోపాలకు గుర్తు. గణేశుడు వాటిని జయించే శక్తి. అందుకే వినాయకుడి వాహనమైన ఎలుకను చూడటానికి భక్తులు తరలివచ్చారు. పసుపు వినాయకుడి దగ్గర ఎలుక చేసిన విన్యాసాలు ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించాయని భక్తులు అంటున్నారు. అలాగే ఏలూరు జిల్లాకు పొరుగున బిక్కవోలులో శ్రీలక్ష్మీ గణపతి ఆలయం ఉంది. ఇక్కడ స్వామివారి చెవిలో కోరికలు చెబితే నెరవేరుతాయని భక్తులు నమ్ముతారు. అందుకే జిల్లా నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా భక్తులు వస్తుంటారు. కుడుములు వండి స్వామికి నైవేద్యంగా పెట్టి మొక్కులు తీర్చుకుంటారు. ఒక భక్తునికి కలలో స్వామివారు కనిపించి దేవాలయం కట్టించమని కోరారట. అప్పటినుంచి స్వామివారు స్వయంభూగా వెలిశారని చెబుతారు. స్థల పురాణం ప్రకారం, ఒకప్పుడు ఒక భక్తుడి కలలో స్వామివారు కనిపించారు. "నేను భూమిలోనే ఉన్నాను, నాకు దేవాలయం కట్టించు" అని కోరారట. అంతేకాకుండా స్వామివారి విగ్రహం రోజురోజుకు పెరుగుతోందని భక్తులు నమ్ముతారు. అందుకే ప్రతి ఏటా గణపయ్యకు చవితి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తారు. ఈ గణపతి ఆలయం కాకినాడకు 30 కి.మీ దూరంలో ఉంది. అదే రాజమహేంద్రవరానికి అయితే 40 కి.మీ దూరంలో ఉంది. ఈ ఊరికి ప్రతి అరగంటకు రాజమహేంద్రవరం, కాకినాడ నుంచి ఆర్టీసీ బస్సులు నడుస్తున్నాయి.

డా.బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి వినాయక స్వామి ఆలయం ఉంది. ఆ గణనాథుడికి ఒక కొబ్బరికాయ సమర్పించి సంకల్పం స్మరించుకోవాలి.. అనంతరం స్వామి వారిని దర్శించుకుంటే కోరికలు నెరవేరుతాయని భక్తుల నమ్మకం. ఆ కోరిన నెరవేరిన తర్వాత పునర్దర్శనానికి వచ్చినప్పుడు మొక్కులు చెల్లించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ ఆలయం పవిత్ర గౌతమి గోదావరి నది సమీపంలో ఉంది.

## వాట్సాప్‌కు ట్రాఫిక్ చలానాలు వస్తున్నాయా..

**విజయవాడ:** సైబర్ నేరగాళ్లు కొత్త, కొత్త మార్గాల్లో జనాల్ని బురిడీ కొట్టిస్తున్నారు. డిజిటల్ అరెస్ట్, మొబైల్‌కు లింక్‌లు, గిఫ్ట్‌లు, ఆఫర్ల పేరుతో ముంచేస్తున్నారు. అయితే ప్రజల్ని పోలీసులు ఎప్పటికప్పుడు అలర్ట్ చేస్తున్నారు.. ప్రజలు సైబర్ నేరాలపట్ల అవగాహనతో ఉంటున్నారు. అయితే సైబర్ కేటుగాళ్లు ఇటీవల కాలంలో ఏపీకే ఫైల్స్‌తో జనాల్ని బోల్తా కొట్టిస్తున్నారు. పథకాలు, వాహనాల చలానాలు, ప్రభుత్వం నుంచి పంపిస్తున్నట్లుగా ఏపీకే ఫైల్స్ పంపించి ముంచేస్తున్నారు. తాజాగా విజయవాడకు చెందిన యువకుడు సైబర్ కేటుగాళ్ల చేతిలో మోసపోయారు.



విజయవాడ అజిత్‌సింగ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నందమూరి నగర్‌లో ఓ యువకుడు నివాసం ఉంటున్నారు.. ఆయన వ్యాపారం చేస్తుంటారు. ఈ క్రమంలో ఈ నెల 22న ఆయన వాట్సాప్‌కు ఈ-చలానా పేరుతో ఓ మెసేజ్ వచ్చింది.. వాహనానికి సంబంధించి చలానా కావడంతో ఆ యువకుడు అలర్ట్ అయ్యారు. వెంటనే ఆ ఏపీకే ఫైల్‌ను క్లిక్ చేశారు. ఆ వెంటనే ఆ యువకుడి రెండు క్రెడిట్ కార్డుల నుంచి మూడు విడతలుగా రూ.1.78 లక్షలు మాయం అయ్యాయి. రూ.47,097, రూ.65,777, రూ.65,777 చొప్పున డబ్బులు కట్ అయినట్లుగా మెసేజ్‌లు వచ్చాయి. అప్పుడు కానీ ఆ యువకుడికి సైబర్ మోసం జరిగిందని అర్థంకాలేదు. వెంటనే అతడు తన క్రెడిట్ కార్డుల్ని బ్లాక్ చేయించారు. సైబర్ కేటుగాళ్లు వైరస్ ఉన్న ఏపీకే ఫైల్స్‌ను యువకుడికి పంపారు.. దాన్ని క్లిక్ చేసిన వెంటనే యువకుడి మొబైల్ సైబర్ నేరగాళ్ల ఆధీనంలోకి వెళ్లిపోయింది. ఇంకేముంది మొబైల్‌లో ఉన్న సమాచారా న్ని లాగేశారు.. అతడి క్రెడిట్ కార్డుల నుంచి డబ్బులు నొక్కేశారు. యువకుడు వెంటనే స్పందించి కార్డులు బ్లాక్ చేయించ బట్టి సరిపోయిందని.. లేకపోయి ఉంటే మొత్తం డబ్బులు మాయం చేసేవారని పోలీసులు చెబుతున్న రు. ఒకవేళ ఎవరికైనా వాహనాలకు సంబంధించి చలానా పేరుతో వాట్సాప్‌కు ఏపీకే ఫైల్స్, ఇతర సమాచారం వస్తే జాగ్రత్తగా ఉండాలని అలర్ట్ చేశారు. ఏపీకే ఫైల్స్ విషయంలో జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు. ఏపీలో ఇటీవల సైబర్ నేరగాళ్లు తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాల పేరుతో అమాయకుల్ని మోసం చేసిన సంగతి తెలిసిందే.

## ఆ జిల్లా కలెక్టరేట్ తరలింపు..

**పశ్చిమ గోదావరి:** కలెక్టరేట్‌ను తరలిస్తున్నారనే ప్రచారంతో పొలిటికల్ హీట్ పెరిగింది. గత ప్రభుత్వ హయాంలో భీమవరం కేంద్రంగా పశ్చిమ గోదావరి జిల్లా ఏర్పడింది. కాకపోతే కొత్త జిల్లాకు అవసరమైన ప్రభుత్వ కార్యాలయాలు అందుబాటులో లేకుండా పోయాయి. దీంతో కలెక్టరేట్ కార్యాలయాన్ని ప్రైవేటు భవనంలో కొనసాగిస్తున్నారు. అయితే శాశ్వత కలెక్టరేట్ భవనం కోసం స్థలం ఎంపిక చేశారు. కలెక్టరేట్ కోసం 20 ఎకరాల భూమిని, రూ.100 కోట్ల నిధులను ప్రభుత్వం మంజూరు చేసింది.

2023 మార్చి 24న భూమిని మార్కెటింగ్ శాఖ నుంచి రెవెన్యూ శాఖకు బదిలీ చేస్తూ జీవో జారీ చేశారు. అవసరమైన రెవెన్యూ రికార్డుల్లో మార్పులు చేశారు. రూ.80 కోట్లతో కలెక్టరేట్ భవనం నిర్మించేందుకు టెండర్లు కూడా పూర్తి చేశారు. కొత్త ప్రభుత్వం కలెక్టరేట్ నిర్ణయాన్ని రద్దు చేసింది. ఈ క్రమంలో తాజాగా కలెక్టరేట్‌ను భీమవరంలో కాకుండా ఉండి నియోజకవర్గానికి తరలిస్తున్నారనే ప్రచారం మొదలైంది. ఉండి నియోజకవర్గంలోని పెదమిరం దగ్గర కలెక్టరేట్ నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలని కొందరు కూటమి నేతలు ముఖ్యమంత్రిని కోరినట్లు వార్తలొచ్చాయి. దీనితో కలెక్టరేట్‌ను తరలిస్తారనే ఊహాగానాలు మొదలయ్యాయి. ఈ అంశంపై పీఏసీ ఛైర్మన్, భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు, శాసనమండలి ఛైర్మన్ కొయ్యే మోషన్ రాజు స్పందించారు. కలెక్టరేట్ తరలింపు ఉండదని పులపర్తి రామాంజనేయులు తేల్చి చెప్పారు. భీమవరం నుంచి కలెక్టరేట్ ఎక్కడికీ తరలిపోవడం లేదన్నారు. భీమవరం కలెక్టరేట్ తరలిపోతుందనే వార్తలపై ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. కలెక్టరేట్ జిల్లా కేంద్రంలోనే ఉంటుం దని ఆయన భరోసా ఇచ్చారు. భవిష్యత్తు అవసరాలకు తగ్గట్టుగా కొత్త భవనాల నిర్మాణం కోసం సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఏఎంసీ ఆవరణ, ప్రస్తుత కలెక్టరేట్ స్థలం, తాడేరు రోడ్డు, దిర్సుమర్రు రోడ్డులో స్థలాలు అందుబాటులో ఉన్నాయన్నారు. భవన సముదాయాల నిర్మాణ పనులను వీలైనంత త్వరగా ప్రారంభిస్తామన్నారు. పశ్చిమ గోదావరి జల్లా కలెక్టరేట్‌ను భీమవరం నుంచి తరలించాలని చూస్తున్న కూటమి నేతలు ఆ ప్రయత్నాలు మానుకోవాలని శాసనమండలి ఛైర్మన్ కొయ్యే మోషన్ రాజు సూచించారు. భీమవరం నుంచి కలెక్టరేట్ తరలిస్తే మిగతా నియోజకవర్గాల వారికి దూరం పెరుగుతుందన్నారు. దీనివల్ల రవాణా కష్టమవుతుంది అన్నారు. ఈ విషయంలో కూటమి ప్రభుత్వం జాగ్రత్తగా అడుగులు వేయాలన్నారు.



## బుడమేరుకు వరదలు...

**ఎన్టీఆర్:** జిల్లాలో బుడమేరు వరద ప్రవాహం నియంత్రణలోనే ఉందని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. ఖమ్మం, వరంగల్ వర్షాలతో మున్నేరుకు వరద వస్తున్నా, ఏపీలో పరిస్థితి అదుపులోనే ఉందన్నారు. ప్రకాశం బ్యారేజీ వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసి, 95 గ్రామాల ప్రజల కోసం పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశారు. హోంమంత్రి అనిత అధికారులతో సమీక్షించి, కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు చేయాలని, ఎన్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు.

ఎన్టీఆర్ జిల్లాలో వరద పరిస్థితి, బుడమేరుకు వరదపై ఏపీ హోంమంత్రి అనిత, ఇతర అధికారులు ఆరా తీశారు. బుడమేరు దగ్గర వరద లేదని, నీటి ప్రవాహం నియంత్రణలోనే ఉందని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. ఖమ్మం, వరంగల్ వర్షాలతో మున్నేరుకు వరద వస్తున్నా.. బుడమేరు దగ్గర వరద పరిస్థితి ఏమీ లేదని.. ఏపీలో ఇబ్బంది లేదన్నారు. పరిస్థితి అదుపులోనే ఉందని, ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని ఆయన భరోసా ఇచ్చారు. ప్రకాశం బ్యారేజీ వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారని..95 గ్రామాల ప్రజల కోసం పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. పోతుల వాగు, నల్ల వాగు వద్ద నీరు ఉద్ధృతంగా ప్రవహిస్తోందన్నారు. కొండ ప్రాంతాల్లో ఉన్న ప్రజలు పునరావాస కేంద్రాలకు వెళ్లాలని ఆయన సూచించారు. పరిస్థితిని ఎదుర్కొనేందుకు యంత్రాంగం మొత్తం అప్రమత్తంగా ఉందన్నారు.

ఏపీలో వర్షాలపై హోంమంత్రి అనిత అధికారులతో పరిస్థితిని సమీక్షించారు. ఆమె కలెక్టర్లతో ఫోన్‌లో మాట్లాడారు.. జిల్లాల్లో కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. సహాయక చర్యల కోసం ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచాలని తెలిపారు. కృష్ణా పరివాహక ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలిపారు. సహాయక చర్యల కోసం సిబ్బందిని సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. ప్రమాదకర హోర్డింగులు, కూలిన చెట్లను వెంటనే తొలగించాలని ఆదేశించారు.

మరోవైపు ప్రకాశం బ్యారేజీకి భారీగా వరద వస్తోంది. దీంతో మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ ఈ విషయాన్ని తెలిపారు. బ్యారేజీలోకి, బయటకు నీటి ప్రవాహం 4.05 లక్షల క్యూసెక్కులుగా ఉంది. వర్షాల వల్ల కృష్ణా, గోదావరి, తుంగభద్ర నది ప్రాంతాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అధికారులు చెప్పారు. "పొంగిపొర్లే వాగులు, కాలువలు దాటే ప్రయత్నం చేయరాదు" అని సూచించారు.

విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ విద్యుత్ అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. వర్షాల వల్ల విద్యుత్ సమస్యలు తలెత్తిన ప్రాంతాల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కొన్ని ప్రాంతాల్లో తప్ప పెద్దగా సమస్యలు లేవని అధికారులు తెలిపారు. ఉత్తరాంధ్రలో నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్న చోట విద్యుత్ సరఫరా నిలిపివేశామని, తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రమాదాలు జరగకుండా ప్రజలను అప్రమత్తం చేయాలని మంత్రి గొట్టిపాటి సూచించారు. వినాయక విగ్రహాల తరలింపు సమయంలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఒకట్రెండు చోట్ల మాత్రమే సమస్యలు ఉన్నాయని, మిగతా ప్రాంతాల్లో పరిస్థితి అదుపులో ఉందని అధికారులు మంత్రికి వివరించారు. నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్న ఉత్తరాంధ్ర ప్రాంతంలో విద్యుత్ సరఫరాను నిలిపివేసి, భద్రతా చర్యలు తీసుకుంటున్నామని అధికారులు తెలిపారు.

## ప్రకాశం బ్యారేజీకి భారీగా వరద..

**ఏపీ:** ఏపీలో భారీ వర్షాలు కొనసాగుతున్నాయి.. గతవారం, ఈ వారం ఎడతెరిపి లేకుండా కుండపోతగా కురుస్తూనే ఉంది. రాష్ట్రంలో కురుస్తు వర్షాలకు తోడు ఎగువ ప్రాంతాల్లో పడుతున్న వానలకు ప్రకాశం బ్యారేజీకి వరద ప్రవాహం పెరుగుతోంది. ప్రస్తుతం 3,03,000 క్యూసెక్కుల నీరు బ్యారేజీకి చేరుతోంది. అధికారులు 69 గేట్లను ఎత్తి 2,97,000 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. పులిచింతల నుంచి వరద ప్రవాహం పెరిగే అవకాశం ఉంది. మరో రెండు మూడు గంటల్లో మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశం ఉంది అంటున్నారు. ఇప్పటికే అధికారులు కృష్ణా నది పరివాహక ప్రాంత ప్రజలను అప్రమత్తం చేశారు. మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని ఆదేశించారు. ఉమ్మడి కృష్ణా జిల్లాలోని లోతట్టు ప్రాంతాల ప్రజలను కూడా అప్రమత్తం చేశారు. కృష్ణానది పరీవాహక ప్రాంత ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని.. లంక గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వినాయక నిమజ్జనాల్లో జాగ్రత్తలు పాటించాలని.. వాగులు,/కాలువలు దాటే ప్రయత్నం చేయరాదన్నారు.

విజయవాడ నగరంలో వర్షం నీరు రోడ్ల మీద నిలిచిపోయింది.. రోడ్లు కాలువలలా మారాయి. డ్రైనేజీలు పొంగిపొర్లుతున్నాయి. డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో నీరు బయటకు వస్తోంది. ప్రజల జీవనం స్తంభించింది. మళ్లిస్తున్నారు.దీంతో ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కట్టెలేరు వంతెనపై వరద ఉధృతి పెరిగింది.. అధికారులు వరద నీటిని మళ్లిస్తున్నారు. మైలవరం, గన్నవరం, పామర్రు, నందిగామ, జగ్గయ్యపేట, తిరువూరు, పెనమలూరు, మచిలీపట్నం, అవనిగడ్డ ప్రాంతాల్లో వర్షాల వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

ఎగువ నుంచి వస్తున్న నీటితో గోదావరికి వరద ఉధృతి పెరుగుతోంది.

స్కూళ్లకు ప్రభుత్వం సెలవు ప్రకటిం చింది.. జిల్లా కలెక్టర్ కె వెట్రిసె ల్వి సెలవులకు సంబంధిం చిన ఆదేశాలు జారీ చేశారు. కుక్కునూరు-దాచారం మధ్య ప్రవహిస్తున్న గుండెటి వాగు పొంగిపోర్లు తుండటంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. లోతట్టు ప్రాంతాల్లో ఉంటున్న ప్రజల్ని ముందుగానే అధికారులు అలర్ట్ చేశారు.



# రైతులకు భారీ శుభవార్త..

## రూ.లక్షకు రూ.50 వేలు కడితే చాలు..

సంగారెడ్డి: టెక్నాలజీ అనేది ప్రతీ రంగంలోకి దూసుకెళ్లింది. దానిని ప్రస్తుత అవసరాలకు వినియోగిస్తే ఫలితాలు అమోఘంగా ఉంటాయి. వ్యవసాయ రంగంలో కూడా నూతన టెక్నాలజీని ఉపయోగించుకొని అనేక పరికరాలు తయారు చేశారు. వాటిని కొనేందుకు రైతుల వద్ద అంత డబ్బు ఉండకపోవచ్చు.. అలాంటి వారి కోసమే ప్రభుత్వం కొన్ని పరికరాలను సబ్సిడీ కింద అందజేస్తోంది. 50 శాతం వరకు సబ్సిడీ అందిస్తుంది. స్థానిక ఏఈఓల వద్ద రైతులు అవసరమైన పత్రాల జిరాక్స్‌లను జతచేసి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.

వ్యవసాయ పరికరాల కొనుగోలు ఇప్పుడు రైతులకు భారమయ్యే అవసరం లేకుండా చేసింది. ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ విధానం వల్ల రైతులు సగం ఖర్చుతోనే ఆధునిక పరికరాలను పొందే అవకాశం ఏర్పడింది. ఉదాహరణకు.. ఒక రోటవేటర్ అసలు ధర రూ.1,00,000 అని భావిస్తే.. ఎస్సీ, ఎస్టీ మరియు మహిళా రైతులు కేవలం రూ.50,000 మాత్రమే చెల్లించాలి. మిగిలిన రూ.50,000 సబ్సిడీగా ప్రభుత్వం భరిస్తుంది. ఇతర కేటగిరీల రైతులు 40 శాతం సబ్సిడీ పొందుతారు. అంటే అదే రోటవేటర్ వారికి రూ.40,000కి అందుతుంది. ఇలా ఒకరికొకరు ఆర్థికంగా తక్కువ భారంతో పరికరాలు అందుతాయి.

సబ్సిడీలో రైతులు కొనుగోలు చేసే పరికరాల లిస్ట్ వివరాలు ఇలా ఉన్నాయి. 461 బ్యాటరీ స్ప్రేయర్లు, 61 పవర్ స్ప్రేయర్లు, పంపులు, 22 రోటవేటర్లు, 6 సీడ్ కమ్ ఫెర్టిలైజర్ డ్రిల్లులు, 38 డిస్క్ హ్యారోలు, కల్టివేటర్లు, ఎంబీ ప్లౌలు, కేజీ వీల్స్.. 7 పవర్ వీడర్లు, 2 బ్రష్ కట్టర్లు, 2 పవర్ టిల్లర్లు, 4 మొక్కజొన్న షెల్లర్లు, 1 స్ట్రా బేలర్ లు ఉన్నాయని ఏవో హరీష్ పవర్ తెలిపారు. వీటికి దరఖాస్తు చేసుకోవాలంటే.. రైతులు తమ ఆధార్, పాస్ పుస్తకం, బ్యాంక్ వివరాలు, ట్రాక్టర్ జిరాక్స్, సాయిల్ హెల్త్ కార్డ్, ఫోటోలు జతచేసి.. క్లస్టర్ లేదా మండల వ్యవసాయ అధికారి వద్ద దరఖాస్తు సమర్పించాల్సి ఉంటుంది. ఈ పథకం ద్వారా చిన్న రైతులు కూడా ఆధునిక సాంకేతికతను వినియోగించుకోగలరు. దీని వలన పంట దిగుబడి పెరుగుతుంది.. ఖర్చు తగ్గుతుంది, సమయం కూడా ఆదా అవుతుంది. ప్రతీ రంగంలో దూసుకెళ్తున్న టెక్నాలజీ వ్యవసాయం రంగంలో కూడా విరివిగా ఉపయోగిస్తున్నారు. ఒకప్పుడు పొలానికి మందు పిచికారీ చేయాలంటే రైతు ఆ పని పూర్తి చేసేవారు. కానీ నేడు డ్రోన్ల ద్వారా ఆ పనులను నిమిషాల వ్యవధిలోనే చేసేస్తున్నాయి. అందుకే టెక్నాలజీతో పాటే మనం కూడా పరుగెత్తాల్సి వస్తోంది.

# ట్రైన్ ప్రయాణికుల అలర్ట్.. భారీగా రైళ్లు రద్దు...



తెలంగాణ: కురుస్తున్న భారీ వర్షాల కారణంగా దక్షిణ మధ్య రైల్వే 36 రైళ్లను రద్దు చేసింది. వరద నీరు ట్రైన్ మార్గాల్లో చేరడంతో ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నారు. అంతేకాకుండా మరో 25 రైళ్ల మార్గాలను మార్చారు. 14 రైళ్లను పాక్షికంగా రద్దు చేశారు. ప్రయాణికుల సహాయం కోసం టోల్ ఫ్రీ నెంబర్లను కూడా అందుబాటులో ఉంచారు.వర్షాల వల్ల కొన్ని రైలు మార్గాల్లో వరద నీరు చేరడంతో ప్రయాణికుల భద్రత దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నారు. మొత్తం 36 రైళ్లను దక్షిణ మధ్య రైల్వే రద్దు చేసింది. ఈ రైళ్లు ప్రధానంగా హైదరాబాద్, సికింద్రాబాద్ నుంచి వివిధ ప్రాంతాలకు నడిచేవి. రద్దైన రైళ్లలో కొన్ని ప్యాసింజర్ రైళ్లు, మరికొన్ని ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఉన్నాయి. మరో 25 రైళ్ల మార్గాలను మార్చారు. ముఖ్యంగా వరద ప్రభావిత ప్రాంతాలైన కామారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లాల మీదుగా వెళ్లే రైళ్లను సురక్షితమైన మార్గాల ద్వారా మళ్లించారు. దీంతో ప్రయాణికులు గమ్యస్థానానికి చేరుకోవడానికి కొంత ఆలస్యం అయ్యే అవకాశం ఉంది. మరో 14 రైళ్లను పాక్షికంగా రద్దు చేశారు. అంటే, ఈ రైళ్లు వాటి గమ్యస్థానానికి కొంత దూరం మాత్రమే ప్రయాణిస్తాయి. ఆ తర్వాత ప్రయాణం నిలిచిపోతుంది. ప్రయాణికులు ప్రత్యామ్నాయ మార్గాలను చూసుకోవాల్సి ఉంటుంది. కామారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి.కొన్ని చోట్ల రైలు మార్గాలపై వరద నీరు నిలిచిపోయింది. మరికొన్ని చోట్ల పట్టాలు కొట్టుకుపోగా.. అధికారులు మరమ్మత్తుల చేపట్టారు. దీని కారణంగా పట్టాలపై నీటి ప్రవాహం ప్రమాదకరంగా మారింది. ఈ పరిస్థితిని అంచనా వేసిన రైల్వే అధికారులు ముందు జాగ్రత్త చర్యగా రైళ్లను రద్దు చేయడం, దారి మళ్లించడం వంటి నిర్ణయాలు తీసుకున్నారు. ఇక రద్దైన ట్రైన్ వివరాల కోసం టోల్ ఫ్రీ నెంబర్లు వెల్లడించారు. కాచిగూడ - 9063318082, నిజామాబాద్ - 9703296714, కామారెడ్డి - 92810 35664, సికింద్రాబాద్ - 040 27786170 నెంబర్లకు డయల్ చేసి వివరాలు తెలుసుకోవచ్చునని చెప్పారు.

నిజామాబాద్, కామారెడ్డి, సిరిసిల్ల, కరీంనగర్, నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాల్లో ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తోంది. ఈ జిల్లాల్లో ఇప్పటికే ఉదయం 8 గంటల నుంచి కొన్ని చోట్ల 100 మిల్లీమీటర్లకు పైగా వర్షపాతం నమోదైంది. ముఖ్యంగా భారీ వర్షాల కారణంగా కొన్ని ప్రాంతాల్లో ఆకస్మిక వరదలు వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరికలు జారీ చేశారు. ఈ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. ఎవరూ బయటకు వెళ్లవద్దు, ముఖ్యంగా వరద ప్రవాహం ఉన్న ప్రాంతాలకు దూరంగా ఉండాలని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు. అనవసర ప్రయాణాలు మానుకోవాలని సూచిస్తున్నారు.

# మహిళలకు ప్రధాని మోదీ కానుక..

## ఉచితంగా ఆటోల పంపిణీ..



తెలంగాణ: వినాయక చవితి పండుగ నాడు తెలంగాణలోని పలువురు మహిళలకు ప్రధాని నరేంద్ర మోదీ అదిరిపోయే గిఫ్ట్ ఇచ్చారు. ఉచితంగా ఆటోలు పంపిణీ చేశారు. మోదీ గిఫ్ట్ కార్యక్రమంలో భాగంగా.. కరీంనగర్ జిల్లాలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్.. 15 మంది మహిళలకు 3.5 లక్షల విలువైన ఎలక్ట్రిక్ ఆటోలను ఉచితంగా పంపిణీ చేశారు. ఇలా ఆటోలు పొందిన వారిలో బీటెక్, పీజీలు చేసిన వారు కూడా ఉండటం గమనార్హం.

వినాయక చవితి పండుగ నాడు ప్రధాని నరేంద్ర మోదీ తెలంగాణ మహిళలకు అదిరిపోయే గిఫ్ట్ ఇచ్చారు. ఒక్కొక్కరికి సుమారు 3.5 లక్షల రూపాయల విలువైన ఆటోలను ఉచితంగా అందించారు. మహిళలు స్వయం ఉపాధి పొందడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆటోలు పొందిన వారిలో పీజీ, బీటెక్ పూర్తి చేసిన మహిళలు కూడా ఉండటం విశేషం. మరి ఈ కార్యక్రమాన్ని ఎక్కడ ప్రారంభించారు.. ఎందుకు వీరికి ఉచితంగా ఆటోలు పంపిణీ చేశారు అనే వివరాల కోసం..

మహిళలు ఆర్థిక స్వాలంభన సాధించేందుకు తన వంతు మద్దతు అందించారు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్.కరీంనగర్ జిల్లాలో పలువురు మహిళలకు మోదీ కానుక కింద ఉచితంగా ఎలక్ట్రిక్ ఆటోలు పంపిణీ చేశారు. జిల్లా కేంద్రంలోని కోర్టు ప్రాంగణంలో ఈ కార్యక్రమం జరిగింది. డ్రైవింగ్ శిక్షణ పూర్తి చేసుకున్న 15 మంది మహిళలకు ఎలక్ట్రిక్ ఆటోలు పంపిణీ చేశారు. ఈ 15 ఆటోల్లో 9 ప్యాసింజర్ ఆటోలు కాగా.. మిగతావి గూడ్స్ ఆటోలు. ఒక్కో ఆటో విలువ 3.5 లక్షల రూపాయలు కాగా.. వీటిని కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ(సీఎస్ఆర్) నిధుల ద్వారా పూర్తిగా ఉచితంగా అందజేశారు. ఇవి పర్యావరణహిత ఆటోలు. వీటిలో స్టీల్ రూఫ్, డబుల్ స్పీకర్ ఎఫ్ఎం వంటి సౌకర్యాలు కూడా ఉన్నాయి. మామూలు డీజిల్, పెట్రోల్ ఆటోలతో పోలిస్తే ఇవి 70-80 శాతం తక్కువ ఖర్చుతో నడుస్తాయి. వీటికి మెయిన్‌టెనెన్స్ కూడా చాలా తక్కువగా ఉండటంతో దీర్ఘకాలం పాటు ప్రయోజనాలు అందిస్తాయని తెలిపారు.

# వృద్ధులే వారి టార్గెట్..



తెలంగాణ: వృద్ధుల భూములను లక్ష్యంగా చేసుకుని నకిలీ పత్రాలతో కాజేస్తున్న ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో ఖాళీ స్థలాలను గుర్తించి, వాటిని అక్రమంగా విక్రయిస్తున్నారు. భూ యజమానులు అప్రమత్తంగా ఉండాలని.. స్థలాన్ని తరచుగా పర్యవేక్షించాలని, అమ్మకానికి లేదని బోర్డు పెట్టాలని పోలీసులు సూచిస్తున్నారు.

వృద్ధులనే టార్గెట్‌గా చేసుకొని వారి స్థలాలను కబ్జా చేస్తున్నారు. హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో ఖాళీ స్థలాలపై కన్నేసి.. నకిలీ డాక్యుమెంట్లతో వాటిని విక్రయించి కోట్లు కొల్లగొడుతున్న ఒక భారీ ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. ముఖ్యంగా పోలీస్ స్టేషన్లు, కోర్టుల చుట్టూ తిరగలేని వృద్ధుల భూములే ఈ అక్రమార్కులకు ప్రధాన లక్ష్యంగా మారాయి.

హైదరాబాద్-యాదగిరిగుట్ట మార్గంలోని రాంపల్లి, ఘట్‌కేసర్ ప్రాంతాల్లో ఖాళీ స్థలాలను గుర్తించి, కబ్జా చేసి, నకిలీ పత్రాలు సృష్టించి వాటిని అక్రమంగా విక్రయిస్తున్న 8 మంది ముఠాను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బీగుడెం అరవింద్, సంపంగి సురేష్ (పవన్), ఈగ హరిప్రసాద్, చెక్కల సోమనాథ్ (సోమయ్య), కొట్ల నాగేంద్ర ప్రసాద్ (రఘునాథ్ రెడ్డి), మిర్ మొహమ్మద్ హుస్సేన్ వంటి వారితో కూడిన ఈ ముఠా నకిలీ డెత్ సర్టిఫికెట్లు, ఈసీ (ఎన్‌కంబరెన్స్ సర్టిఫికెట్), సేల్ డీడ్‌లను సృష్టించి భూములను విక్రయిస్తున్నారు. మరో 13 మంది ఈ ముఠాలో ఉన్నారని.. త్వరలో వారిని కూడా పట్టుకుంటామని పోలీసులు వెల్లడించారు.

### భూ యజమానులకు పోలీసుల సూచనలు

1పెరుగుతున్న భూ కబ్జాల నేపథ్యంలో ఖాళీ స్థలాలు ఉన్న యజమానులు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు. ఈ నేపథ్యంలో భూములను కాపాడుకోవడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.

1మీ ఖాళీ స్థలాన్ని తరచుగా వెళ్లి పర్యవేక్షించండి. వీలైతే, ప్రహరీ గోడ నిర్మించండి.

1మీ స్థలంలో 'అమ్మకానికి లేదు' లేదా 'ప్రవేశం నిషేధం' అనే బోర్డుతో పాటు, మీ పేరు, ఫోన్ నంబర్ స్పష్టంగా కనిపించేలా ఏర్పాటు చేయండి.

1మీ భూమి వివరాలను ఆధార్‌తో అనుసంధానం చేయండి. ఇది మీ భూమికి చట్టబద్ధతను పెంచుతుంది.

1మీకు వయసు ఎక్కువగా ఉండి, తరచుగా భూమిని పర్యవేక్షించలేకపోతే నమ్మకమైన బంధువులు లేదా స్నేహితుల సహాయం తీసుకోండి.

1మీ స్థలం ఉన్న ప్రాంతంలోని స్థానికులతో మంచి సంబంధాలు పెట్టుకోండి. ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే లేదా మీ స్థలంలో ఏదైనా నిర్మాణం ప్రారంభిస్తే వెంటనే వారికి తెలియజేయమని కోరండి.

1ఈ జాగ్రత్తలు పాటించడం ద్వారా అక్రమార్కుల బారిన పడకుండా మీ భూములను కాపాడుకోవచ్చు. ఏదైనా అనుమానం వస్తే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని అధికారులు సూచించారు.

# మహిళా సంఘాల్లో సభ్యులు కాకపోయినా లోన్లు..!

తెలంగాణ: ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఇళ్లు మంజూరైన పేదలకు ఆర్థిక సహాయం చేస్తోంది. స్థలం ఉండి ఇల్లు కట్టుకోలేని వారికి రూ. 5 లక్షల రుణం అందిస్తోంది. దాంతో పాటుగా.. అదనపు ఖర్చుల కోసం మహిళా సంఘాల ద్వారా లేదా బ్యాంకుల ద్వారా రుణాలు ఇస్తున్నారు.

ఈ పథకం కింద ఇళ్లు మంజూరైనప్పటికీ వాటిని నిర్మించుకునే ఆర్థిక స్థోమత కొందరు పేదలకు లేకుండా పోయింది. ఈ నేపథ్యంలో పేదలకు ప్రభుత్వం రుణ సాయం అందిస్తోంది. ఈ పథకంలో భాగంగా ప్రస్తుతం ఖాళీ ఇంటి స్థలం ఉన్న వారికి ఇండ్లు మంజూరు చేశారు. ఒక్కో లబ్ధిదారునికి ప్రభుత్వం రూ. 5 లక్షలు ఇస్తోంది. ఇల్లు నిర్మించుకోవడానికి అవసరమైన డబ్బులు లేని పేదలకు మహిళా సంఘాల ద్వారా 'స్త్రీ నిధి' లేదా బ్యాంకుల నుంచి రుణం అందించాలని ప్రభుత్వం ఆదేశించింది.



ఉమ్మడి నల్గొండ జిల్లాను ఉదాహరణగా తీసుకుంటే.. జిల్లాలో ఇప్పటి వరకు 250 మంది లబ్ధిదారులకు రూ. 2.50 కోట్ల రుణం అందించారు. ప్రతి లబ్ధిదారునికి రూ. లక్ష చొప్పున ఈ రుణం ఇస్తున్నారు. మహిళా సంఘాల్లో సభ్యులు కాని వారికి కూడా సభ్యత్వం కల్పించి రుణాలు అందజేయడానికి చర్యలు తీసుకుంటున్నారు. సంబంధిత డీఆర్‌డీవో సిబ్బంది లబ్ధిదారులను గుర్తించి రుణ మంజూరులో సహాయం చేస్తున్నారు. లబ్ధిదారులు నెలకు రూ. 4 వేల చొప్పున ఈ రుణాన్ని తిరిగి చెల్లించాల్సి ఉంటుంది. ఇంటి నిర్మాణం పూర్తయ్యాక ప్రభుత్వం విడతల వారీగా ఇచ్చే డబ్బులు మంజూరైన వెంటనే, ఈ రుణాన్ని తిరిగి చెల్లించే అవకాశం ఉంది. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగంగా పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఇంటి పునాది పూర్తయితే మొదటి విడత బిల్లు మంజూరవు తుంది. పునాది తవ్వడం, రాతి కట్టడం, సిమెంట్, ఇసుక, కూలీలకు డబ్బుల కోసం ఆర్థిక ఇబ్బందులు పడుతున్న పేదల కోసం ఈ రుణ సాయం ఎంతగా నో ఉపయోగపడుతుందని అధికారులు భావిస్తున్నారు. ఐకేపీ అధికారులు లబ్ధిదారుల వద్దకు వెళ్లి రుణ సాయానికి సంబంధించిన వివరాలు సేకరిస్తు న్నారు. అయితే, కొన్ని బ్యాంకులకు ఇంకా స్పష్టమైన సమాచారం లేదని తెలుస్తోంది.

# ఆ రెండు యూనివర్సిటీల పరిధిలో పలు పరీక్షలు వాయిదా..

తెలంగాణ: గత వారం కాస్త విరామం ఇచ్చిన వానలు.. ఈ వారం మళ్లీ పుంజుకున్నాయి. రెండు రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. కొన్ని జిల్లాల్లో అయితే ఆగకుండా గంటల తరబడి వర్షం కురుస్తూనే ఉంది. నేడు కూడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో పలు జిల్లాల్లో ఇప్పటికే విద్యార్థులకు సెలవు ప్రకటించారు. అలానే రాష్ట్రంలోని రెండు వర్సిటీల పరిధిలో పరీక్షలు వాయిదా వేస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఆ వివరాలు..

పోయిన వారం కాస్త గ్యాప్ ఇచ్చిన వానలు.. రెండు రోజుల నుంచి దంచి కొడుతున్నాయి. ఇక కొన్ని జిల్లాల్లో అయితే గంటల తరబడి ఆగకుండా వాన కురుస్తూనే ఉంది. దీంతో జన జీవనం పూర్తిగా స్తంభించిపోయింది. కామారెడ్డి, మెదక్, ఆదిలాబాద్, ఖమ్మం వంటి జిల్లాల్లో వరద బీభత్సం సృష్టిస్తోంది. నేడు కూడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో విద్యాశాఖ.. పలు జిల్లాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు స్కూళ్లకు నేడు సెలవు ప్రకటించింది. ఇదిలా ఉంటే రెండు యూనివర్సిటీల పరిధిలో పలు పరీక్షలు వాయిదా పడ్డాయి. భారీ వర్షాల నేపథ్యంలో కాకతీయ, శాతవాహన వర్సిటీల పరిధిలో గురువారం నిర్వహించాల్సిన పలు పరీక్షలను వాయిదా వేస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. ఇక ఆ రెండు వర్సిటీల్లో ఒకటి కాకతీయ విశ్వవిద్యాలయం. కేయూ పరిధిలో ఆగస్టు 28, 29 అనగా గురు, శుక్ర వారాల్లో నిర్వహించాల్సి ఉన్న డిగ్రీ, పీజీ పరీక్షలను వాయిదా వేస్తున్నట్లు యూనివర్శిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ప్రకటన చేశారు.

రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. అయితే గురు, శుక్ర వారాల్లో నిర్వహించాల్సిన పరీక్షలు మాత్రమే వాయిదా వేస్తున్నామని.. మిగతా రోజుల్లో నిర్వహించే పరీక్షలు అలానే కొనసాగుతాయని తెలిపారు. వాయిదా వేసిన ఎగ్జామ్స్‌ని




ఎప్పుడు నిర్వహించే అంశంపై త్వరలోనే నిర్ణయం తీసుకుని.. ప్రకటన చేస్తామని తెలిపారు. ఇక కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీ కూడా గురువారం నిర్వహించనున్న బీఎడ్, ఎంఎడ్ పరీక్షలను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది. జిల్లాలో భారీ వర్షం కురుస్తుండటం వల్లే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వర్సిటీ అధికారులు వెల్లడించారు. శుక్రవారం నుంచి మిగతా రోజుల్లో నిర్వహించే పరీక్షలు ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారమే నిర్వహిస్తామని తెలిపారు. వాయిదా వేసిన ఎగ్జామ్స్ ఎప్పుడు నిర్వహించే అంశంపై త్వరలోనే నిర్ణయం తీసుకుని.. దీనిపై ప్రకటన చేస్తామని వెల్లడించారు.

అయితే వీటి కన్నా ముందు తెలంగాణ విశ్వవిద్యాలయం పరీక్షలు వాయిదా వేస్తూ బుధవారం నాడే ప్రకటన చేసిన సంగతి తెలిసిందే. తెలంగాణ యూనివర్సిటీ పరిధిలో ఆగస్టు 28న అనగా నేడు జరగాల్సిన పీజీ, బీఈడీ, ఎంఈడీ పరీక్షలను వాయిదా వేస్తున్నట్లు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. అలానే వాయిదా పడిన పరీక్షలకు సంబంధించి త్వరలోనే కొత్త తేదీలను ప్రకటిస్తామని.. మిగతా ఎగ్జామ్స్ అన్నీ కూడా ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారమే నిర్వహిస్తామని కాలేజీ యాజమాన్యం తెలిపింది. భారీ వర్షాల వల్ల చాలా ప్రాంతాల్లో రోడ్లు దెబ్బతిన్నాయి. పలు మార్గాల్లో రైళ్లను కూడా రద్దు చేశారు. దీంతో విద్యార్థులు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలంటే తీవ్రంగా ఇబ్బంది పడాల్సిన పరిస్థితి. దీన్ని దృష్టిలో ఉంచుకునే ఆయా వర్సిటీల డైరెక్టర్లు నిర్ణయం తీసుకుంటున్నారు.

# వాతావరణ శాఖ కీలక అలర్ట్..



తెలంగాణ: రెండు రోజుల నుంచి తెలంగాణలోని పలు జిల్లాల్లో వానలు దంచికొడుతున్నాయి. హైదరాబాద్ సహా.. పలు ప్రాంతాల్లో కుండపోత వర్షం కురుస్తోంది. ఇక కామారెడ్డి, ఖమ్మం, ఆదిలాబాద్, మెదక్ జిల్లాల పరిస్థితి గురించి చెప్పడానికి మాటలు లేవు. భారీ వర్షాలతో ఈ జిల్లాల్లో జనజీవినం అస్తవ్యస్తం అయ్యింది. కుండపోత వాన కారణంగా వాగులు, వంకలు, చెరువులు పొంగి పొర్లుతున్నాయి. ఇళ్లు, పంట పొలాలు వరద నీటిలో మునిగిపోయి.. జనాలు అవస్థలు చెప్పడానికి లేదు. పలు ప్రాంతాల్లో జనాలు వరద నీటిలో చిక్కుకుని.. ఇబ్బంది పడుతున్నారు. ఇదిలా ఉండగా తాజాగా వాతావరణ శాఖ కీలక అలర్ట్ జారీ చేసింది. పలు జిల్లాల్లో నాన్‌స్టాప్ వానలు కురుస్తాయని.. అవి ఎప్పుడు ఆగుతాయో చెప్పలేమని తెలిపింది. కనుక ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని సూచించింది. తెలంగాణలోని పలు జిల్లాలకు వాతావరణ శాఖ కీలక అలర్ట్ జారీ చేసింది. రాష్ట్రంలోని కరీంనగర్, కామారెడ్డి, నిజామాబాద్, సిరిసిల్ల, ఆదిలాబాద్, నిర్మల్, జిల్లాల్లో ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురుస్తున్నాయని.. ఇవి ఇప్పట్లో ఆగేలా లేవని చెప్పుకొచ్చింది. ఈ జిల్లాలోని పలు ప్రాంతాల్లో గురువారం ఉదయం 8 గంటల నుంచి వర్షం కురుస్తుందని.. దీంతో చాలా చోట్ల 100 మి.మీ వర్షపాతం నమోదైందని చెప్పుకొచ్చింది. ఈ జిల్లాల్లో మరిన్ని భారీ వర్షాలు కురిసి.. బీభత్సం సృష్టించే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. కొన్ని ప్రాంతాల్లో ఆకస్మిక వరదలు సంభవించే అవకాశం ఉందని వాతావరణ శాఖ చెప్పుకొచ్చింది. అలానే సంగారెడ్డి, సిద్దిపేట, మెదక్, పెద్దపల్లి, హన్మకొండ వంటి కొన్ని ప్రాంతాల్లో మోస్తరు వానలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తుంది. నేడు చాలా ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో ప్రజలంతా ఇళ్లలోనే సురక్షితంగా ఉండాలని వాతావరణ శాఖ సూచించింది. ఇదిలా ఉంటే తెలంగాణ రాష్ట్రంలో వానలు, వరదల తీవ్రత, సహాయక చర్యలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గురువారం నాడు సమీక్ష నిర్వహించారు. జూబ్లీహిల్స్‌లోని నివాసంలో అధికారులతో ఆయన భేటీ అయ్యి.. పలు అంశాలపై చర్చించారు. ఈ సమీక్షలో మంత్రులు సీతక్క, భట్టి విక్రమార్క, శ్రీధర్‌బాబులు పాల్గొన్నారు. వరద ప్రభావిత జిల్లాల పరిస్థితి గురించి ఆరా తీశారు. పరిస్థితి తీవ్రత గురించి ఆయా జిల్లాల అధికారులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఇక భారీ వర్షాల కారణంగా కామారెడ్డి జిల్లాలోని పలు గ్రామాల ప్రజలు ఇళ్లకు తాళాలు వేసి సురక్షిత ప్రాంతాలకు చేరుకుంటున్నారు.

# బ్లేడుతో బ్యాగ్ కట్ చేసి రూ. 2.50 లక్షలు చోరీ చేసిన కిలేడీలు

నల్గొండ: ఇద్దరు మహిళలు ఒక వ్యక్తి బ్యాగును బ్లేడుతో కోసి రూ.2.50 లక్షలు దొంగిలించారు. బాధితుడు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటన స్థానికంగా సంచలనం సృష్టించింది.

తెలుగు బ్లాక్ బస్టర్ మూవీ 'అతడు' ట్రైన్ సీన్ గుర్తుందా.. ఆ మూవీలో హీరో మహేష్ బాబు సుపారీ కిల్లర్ రోల్‌లో ఓ డీల్ కుదుర్చుకుంటాడు. డీల్ తర్వాత డబ్బులు ఉన్న బ్యాగును ట్రైన్‌లో ఓ వ్యక్తికి ఇచ్చి పంపిస్తాడు కోట శ్రీనివాసరావు. అయితే సదరు వ్యక్తికి తెలియకుండానే అదే ట్రైన్‌లో చాలా తెలివిగా.. మహేష్ బాబు బ్యాగును కట్ చేసి అందులోనే డబ్బులతో అక్కడి నుంచి వెళ్లిపోతాడు. ఈ సీన్ చాలా ఫేమస్. ఇప్పటికీ మీమ్స్‌లో వాడుతుంటారు. అచ్చం అటువంటి ఘటనే నల్గొండ జిల్లాలోని నకిరేకల్ కో-ఆపరేటివ్ బ్యాంకులో చోటు చేసుకుంది. అతడు సినిమాను తలపించేలా ఇద్దరు మహిళలు చాకచక్యంగా ఒక వ్యక్తి బ్యాగ్‌ను బ్లేడుతో కోసి డబ్బులు దొంగిలించారు. ఆలస్యంగా ఈ ఘటన వెలుగులోకి రాగా.. చోరీ తీరు చేసి పోలీసులు సైతం షాక్ అయ్యారు. ఈ ఘటన 'అతడు' సినిమాలో మహేష్ బాబు డబ్బులు దొంగిలించే సన్నివేశాన్ని గుర్తుకు తెస్తోందని చర్చించుకుంటున్నారు.

ఒగోడు గ్రామానికి చెందిన మాదా నాగరాజు గోల్డ్ లోన్ కోసు నకిరేకల్ కో-ఆపరేటివ్ బ్యాంకుకు ఇటీవల వెళ్లాడు. బంగారం బ్యాంకులో డిపాజిట్ చేసి రూ.3 లక్షలు లోన్ తీసుకున్నాడు. ఆ తర్వాత తన బ్యాగ్‌ను భుజానికి తగిలించుకుని బ్యాంకులోనే కూర్చున్నాడు. సరిగ్గా అదే సమయంలో.. ఇద్దరు మహిళలు అతడి పక్కన అటు, ఇటుగా కూర్చుకు న్నారు. సినిమాల్లో మాదిరిగా.. ఒక మహిళ నాగరా జు దృష్టిని మరల్చగా.. మరో మహిళ చాకచక్యంగా అతడి బ్యాగ్‌ను బ్లేడుతో కోసింది. బ్యాగ్‌లోని రూ. 2.50 లక్షల నగదు కిందపడిపోవడంతో వాళ్ళు ఆ డబ్బును తమ వెంట తెచ్చుకున్న కవర్‌లో చుట్టేసు కొని.. ఎవరికీ అనుమానం రాకుండా బయటకు వెళ్ళిపోయారు. ఈ మొత్తం వ్యవహారం బ్యాంకులోని సీసీ కెమెరాల్లో స్పష్టంగా రికార్డయింది. బ్యాంకు నుంచి బయటకు వచ్చిన తర్వాత బ్యాగ్‌ను చూసుకు న్న నాగరాజు.. డబ్బులు లేకపోవడంతో షాక్ తిన్నాడు. వెంటనే బాధితుడు పోలీసులను ఆశ్రయిం చడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభిం చారు. సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా పోలీసులు ఆ మహిళల కోసం గాలిస్తున్నారు. ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. అంత ఈజీగా ఎలా డబ్బు కొట్టేశారని చర్చించుకుం టున్నారు. కాగా, డబ్బుల విషయంలో జాగ్రత్తగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు. బ్యాంకులకు వెళ్లిన సమయంలో అప్రమత్తంగా ఉండాలని చెబుతున్నారు.

# వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ గోల్డ్ ఎడిషన్‌లో బాలయ్యకు చోటు

భారతీయ సినిమా రంగంలో 50ఏళ్ల అసాధారణ ప్రయాణాన్ని పురస్కరించుకుని అగ్ర కథానాయకుడు బాలకృష్ణకు అరుదైన గౌరవం దక్కింది. లండన్‌కి చెందిన వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ గోల్డ్ ఎడిషన్‌లో ఆయనకి చోటు- దక్కింది. భారతీయ చిత్ర పరిశ్రమలో ఈ గౌరవాన్ని పొందిన తొలి నటుడు ఆయనే. ఈ ఘనతని పురస్కరించుకుని ఈ నెల 30న హైదరాబాద్‌లో బాలకృష్ణను సత్కరించనుంది వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్. ఈ సందర్భంగా ఆ సంస్థ సీఈవో సంతోశ్ శుక్లా స్పందిస్తూ... నటుడిగా బాలకృష్ణ ఘనమైన వారసత్వాన్ని, హిందూపురం శాసనసభ్యుడిగా, బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ ఛైర్మన్‌గా ప్రజలకు అందించిన సేవల్ని ప్రశంసించారు. బాలకృష్ణ గొప్పతనం వెండితెరని మించి విస్తరించిందని, ఆయన అంకితభావం, సామాజిక సేవ స్ఫూర్తిదాయకం అన్నారు. అరుదైన ఈ గౌరవాన్ని పురస్కరించుకుని బాలకృష్ణకు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి



లోకేశ్‌తో పాటు- పలువురు ప్రముఖులు సామాజిక మాధ్యమాల వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. బాలకృష్ణ సినీ రంగానికి చేసిన సేవలకుగానూ భారత ప్రభుత్వం కొన్ని నెలల కిందే పద్మభూషణ్ పురస్కారాన్ని ప్రదానం చేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం బాలకృష్ణ 'అఖండ 2' చిత్రంలో నటిస్తున్నారు. ఈ క్రమంలోనే ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, సినీ నటు-డు పవన్ కల్యాణ్ సైతం సోషల్ మీడియా ద్వారా బాలకృష్ణకు శుభాకాంక్షలు తెలుపుతూ ఆయన సినిమాకు చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా.. ఆయన తన పోస్టులో బాలనటుడిగా తెలుగు చలన చిత్ర రంగంలోకి స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి నట వారసుడిగా

అడుగుపెట్టి జానపదాలు, కుటుంబ కథా చిత్రాలు, యాక్షన్ చిత్రాలతో ప్రేక్షకులను మెప్పిస్తూ, నట జీవితంలో 50 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణం పూర్తి చేసుకున్న తరుణంలో వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు- సాధించిన ప్రముఖ నటులు, హిందూపురం ఎమ్మెల్యే పద్మ భూషణ్ నందమూరి బాలకృష్ణ గారికి మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేస్తున్నాను. ఆయన మరిన్ని సంవత్సరాలు తన నటనతో ప్రేక్షకులను అలరిస్తూ, ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షిస్తున్నా అన్నారు.




# చవితి రోజు సువ్విసువ్వి పాట విడుదల

కథానాయకుడు పవన్ కల్యాణ్ 'ఓజీ'తో థియేటర్లలో సందడి చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఆయన.. ప్రియాంక అరుల్ మోహన్ జంటగా నటించిన ఈ చిత్రాన్ని సుజీత్ తెరకెక్కించారు. డీవీవీ ఎంటర్-టైన్‌మెంట్ సంస్థ నిర్మించింది. ఇమ్రాన్ హష్మీ ప్రతినాయకుడిగా నటించారు. ఈ సినిమా సెప్టెంబరు 25న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే ఈ నెల 27న వినాయక చవితి సందర్భంగా దీంట్లోని 'సువ్వి సువ్వి' అనే గీతాన్ని విడుదల చేయనున్నారు. అందులో పవన్, ప్రియాంక జంటగా నీటిలో దీపాల్ని వదులుతూ కనిపించారు. ఇది ముంబయి నేపథ్యంగా సాగే గ్యాంగ్‌స్టర్ డ్రామా కథతో రూపొందింది. పవన్ ఇందులో ఓజాస్ గంభీర అనే శక్తిమంతమైన పాత్రలో కనువిందు చేయనున్నారు. ఈ చిత్రానికి తమన్ సంగీతమందిస్తున్నారు. అభిమానులు త్వరలో రాబోయే క్షప సినిమా కోసం భారీ అంచనాలతో ఎదురుచూస్తున్నారు. సుజీత్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న క్షప కు సంబంధించిన ప్రమోషనల్ మెటీ-రియల్, పోస్టర్లు, గ్లింప్స్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇటీ-వల విడుదలైన మొదటి పాట సెన్సేషన్ క్రియేట్ చేయగా. ఈ పాటకు సంబంధించిన పోస్టర్‌లో పవన్ కళ్యాణ్, హీరోయిన్ ప్రియాంక రొమాంటిక్ స్టిల్‌లో కనిపించారు. దీపాల కాంతుల్లో ఇద్దరూ ప్రకాశిస్తున్నారు. ఇక ఆ పోస్టర్‌లో పవన్ కల్యాణ్ కుడి చేతిపై జపాన్ భాషలో మూడు పదాలు టాటూ రూపంలో ఉన్నాయి. వాటి అర్థం ఎంటా అని అభిమానులు తల కొట్టుకుంటున్నారు. అయితే సమాచారం ప్రకారం.. మొదటి అక్షరం: ప్రామిస్, రెండో అక్షరం: బలం , మూడో అక్షరం: ఫైర్ దీని అర్థం అంట. ఈ వార్త వైరల్ అవుతుంది. ఈ పవర్‌ఫుల్ వర్డ్స్.. ఈ మూవీలో పవన్ కళ్యాణ్ క్యారెక్టర్‌కు ప్రత్యేకత, సెన్సేషన్‌ను ఇస్తున్నాయి.

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన సినీ ప్రముఖులు..



టాలీవుడ్ సినీ కార్మికులు 18 రోజుల తర్వాత సమ్మె విరమించారు. సమ్మె విరమణకు చొరవ తీసుకొని పరిష్కారం చూపించిన సీఎం రేవంత్ రెడ్డిని సినీ నిర్మాతలు, దర్శకులు కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా చిత్ర పరిశ్రమకు ప్రభుత్వం అండగా ఉంటుందని రేవంత్ హామీ ఇచ్చారు. నైపుణ్యాల అభివృద్ధికి కార్పస్ ఫండ్ ఏర్పాటు చేస్తామని, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీలో శిక్షణ ఇస్తామని చెప్పారు. సినీ కార్మికులను నిర్మాతలు మానవత్వంతో చూడాలని సూచించారు. పరిశ్రమ అభివృద్ధికి అందరూ కలిసి పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.

ఇటీవల టాలీవుడ్ సినీ కార్మికులు సమ్మె విరమించిన సంగతి తెలిసిందే. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చొరవ తీసుకొని ఫిలిం ఫెడరేషన్, ప్రొడ్యూసర్స్ మధ్య సామరస్య పరిష్కారానికి కృషి చేశారు. ఈ నేపథ్యంలో పలువురు సినీ నిర్మాతలు, దర్శకులు ఆదివారం సాయంత్రం ముఖ్యమంత్రిని జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో కలిశారు. కార్మికుల సమ్మె విరమించడానికి సహకరించిన సీఎంకు ధన్యవాదాలు తెలిపారు.

తెలంగాణ ప్రభుత్వం నుంచి చిత్ర పరిశ్రమకు పూర్తి సహకారం ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. సినిమా పరిశ్రమలో సుహృద్భావ పని వాతావరణం ఉండాలని, సినిమా పరిశ్రమకు నియంత్రణ అవసరమని సీఎం అభిప్రాయపడ్డారు. సమస్యలపై త్వరలో సినిమా కార్మికులను కూడా పిలిచి మాట్లాడుతానని చెప్పారు. సినిమా ఇండస్ట్రీలోకి కొత్తగా వచ్చే వారికి స్కిల్స్ పెంచుకునేలా చర్యలు ఉండాలని, పరిశ్రమలో వివిధ అంశాల్లో స్కిల్స్ పెంచుకోవడానికి ఒక కార్పస్ ఫండ్ ను ఏర్పాటు చేయడం వల్ల ప్రయోజనం ఉంటుందని చెప్పారు. ఆయా విభాగాల్లో స్కిల్స్ పెంచుకోవడానికి యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీలో సినిమా పరిశ్రమ కోసం అవసరమైన ఏర్పాట్లు చేస్తామని రేవంత్ వివరించారు.

సినిమా కార్మికుల విషయంలో నిర్మాతలు మానవత్వంతో వ్యవహరించాలని ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి చెప్పారు. సినీ కార్మికులను, నిర్మాతలను ప్రభుత్వం కాపాడుకుంటుందని.. నిర్మాతలు, కార్మికులు, ప్రభుత్వం కలిసి సమగ్రమైన విధానం తీసుకొస్తే బాగుంటుందని అన్నారు. తెలంగాణలో ఒక ముఖ్యమైన పరిశ్రమగా తెలుగు సినిమా రంగం అంతర్జాతీయ స్థాయికి ఎదిగిందని, ఇలాంటి పరిస్థితుల్లో పరిశ్రమలో వివాదం వద్దనే కార్మికుల సమ్మె విరమణకు చొరవ చూపించానని చెప్పారు. నిర్మాతలు, కార్మికుల విషయంలో సంస్కరణలు అవసరమని పేర్కొన్నారు. (బాలయ్య సినీ ప్రయాణం.. ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలోనే ఒక సువర్ణాధ్యాయం: సీఎం చంద్రబాబు)

సినీ పరిశ్రమకు ఏం కావాలో ఒక నియమావళి నిర్దేశించుకుంటే మంచిదన్నారు రేవంత్ రెడ్డి. సినీ ఇండస్ట్రీ విషయంలో నిష్పాక్షికంగా ఉంటానని, పరిశ్రమలో వ్యవస్థలను నియంత్రిస్తామంటే ప్రభుత్వం సహించదని, అందరూ చట్ట పరిధిలో పని చేయాల్సిందేనని స్పష్టం చేశారు. "హైదరాబాద్ లో అంతర్జాతీయ సినిమాల షూటింగ్స్ కూడా జరుగుతున్నాయి. తెలుగు సినిమాల చిత్రీకరణ ఎక్కువగా రాష్ట్రంలోనే జరిగేలా చూడాలి. అంతర్జాతీయ స్థాయిలో తెలుగు సినిమా పరిశ్రమను ఉంచడమే ధ్యేయం" అని సీఎం చెప్పుకొచ్చారు.

# తల్లిదండ్రులు కాబోతున్న రాఘవ్, పరిణీతీ చోప్రా





ఆమ్‌ఆద్మీ పార్టీ ఎంపీ రాఘవ్ చడ్డా, బాలీవుడ్ నటి పరిణీతి చోప్రా దంపతులు తమ అభిమానులకు శుభవార్త చెప్పారు. త్వరలోనే తమ ఇంట్లోకి పండంటి బిడ్డ రాబోతోందని సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. ఇరువురూ చేతులు పట్టుకొని నడుస్తున్న వీడియోను షేర్ చేస్తూ.. 'మా చిన్ని ప్రపంచం.. త్వరలో మా జీవితాల్లోకి రాబోతోంది' అంటూ రాసుకొచ్చారు. దీంతో అభిమానులు, బాలీవుడ్ తారలు వీరికి శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఇటీవల వీరు పాల్గొన్న కపిల్ షోలో మాట్లాడుతూ.. త్వరలోనే గుడ్ న్యూస్ చెబుతామని క్లూ ఇచ్చారు. ఆమ్‌ఆద్మీ పార్టీ ఎంపీ రాఘవ్ చడ్డా - పరిణీతి 2023 సెప్టెంబర్‌లో వివాహబంధంతో ఒక్కటయ్యారు. రాజస్థాన్ రాష్ట్రం ఉదయ్‌పుర్‌లోని లీలా ప్యాలెస్‌లో వీరి వివాహం అంగరంగ వైభవంగా జరిగింది. ప్రియాంక చోప్రా బంధువుగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టారు నటి పరిణీతి చోప్రా. 2011లో విడుదలైన 'లేడీస్ వర్సెస్ రికీ బహ్లా'లో కీలక పాత్ర పోషించారు. 'కిల్ దిల్', 'డిష్యూం', 'గోల్‌మాల్ అగైన్', 'కేసరి', 'సైనా' వంటి చిత్రాల్లో ఆమె కథానాయికగా ప్రేక్షకులను అలరించారు. చివరిగా 'అమర్ సింగ్ చంకీల'తో హిట్‌ను సొంతం చేసుకున్నారు.

# ఓటీటీలో కింగ్డమ్

విజయ్ దేవరకొండ నటించిన పాన్ ఇండియా చిత్రం 'కింగ్డమ్' జులై 31న విడుదలై థియేటర్లలో మంచి విజయం సాధించింది. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటించింది. ఇప్పుడు ఈ సినిమా నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కానుంది. తెలుగు తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో కూడా అందుబాటులో ఉండనుంది.

'కింగ్డమ్'. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం లో తెరకెక్కిన ఈ చిత్రంలో భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటించగా.. సత్యదేవ్ కీలక పాత్ర పోషించారు. జులై 31న థియేటర్లలో రిలీజైన ఈ సినిమా.. బాక్సాఫీస్ దగ్గర విజయం సాధించింది. టాక్ తో సంబంధం లేకుండా కలెక్షన్స్ రాబట్టింది. అయితే ఈ చిత్రం ఇప్పుడు ఓటీటీలో అలరించడానికి రెడీ అయింది. 'కింగ్డమ్' సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను నెట్‌ఫ్లిక్స్ సంస్థ ఫ్యాన్సీ రేటుకి దక్కించుకుంది. థియేట్రికల్ రన్ పూర్తైన తర్వాత, ఓటీటీ రిలీజ్ డేట్ ను అనౌన్స్ చేశారు. ఆగస్టు 27వ తేదీ నుంచి డిజిటల్ ఫ్లాట్ ఫార్మ్‌లో అందుబాటులోకి వస్తుందని అధికారికంగా ప్రకటించారు. తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ భాషలతో పాటుగా.. హిందీలో 'సామ్రాజ్య' అనే పేరుతో స్ట్రీమింగ్ కానుందని తెలిపారు.



# షూటింగ్ పార్ట్ పూర్తి చేసుకుంటున్న టాక్సిక్




కన్నడ, తెలుగుతోపాటు పాన్ ఇండియా ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న మోస్ట్ ఎవెయిటెడ్ ప్రాజెక్టుల్లో ఒకటి టాక్సిక్. కన్నడ స్టార్ హీరో యశ్ లీడ్ రోల్‌లో నటిస్తున్నాడు. యశ్ 19వ ప్రాజెక్ట్‌గా వస్తోన్న ఈ చిత్రానికి పాపులర్ యాక్టర్ కమ్ డైరెక్టర్ గీతు మోహన్ దాస్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీని కేవీఎన్ ప్రొడక్షన్స్‌పై వెంకట్ కే నారాయణ తెరకెక్కిస్తున్నారు. లేడీ సూపర్ స్టార్ నయన తార, కియారా అద్వానీ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. కాగా ఈ సినిమాకు సంబంధించిన అప్‌డేట్ కోసం ఎదురుచూస్తున్న మూవీ లవర్స్‌కు అదిరిపోయే వార్తను షేర్ చేశారు మేకర్స్. ప్రస్తుతం 45 రోజుల యాక్షన్ షెడ్యూల్ కొనసాగుతో ంది. హాలీవుడ్ యాక్షన్ డైరెక్టర్ జేజే పెర్రీ పర్యవేక్షణలో ఈ షెడ్యూల్ నడుస్తోంది. ఈ షెడ్యూల్‌లో పాల్గొంటు-న్న స్టంట్‌మ్యాన్లు అంతా భారత్‌కు చెందిన వారే కావడం విశేషం. హాలీవుడ్ స్టంట్ డైరెక్టర్‌తో భారత బృందం పని చేసే అవకాశం రావడం నిజంగా అరుదైన అవకాశమనే చెప్పాలి. టాక్సిక్ చిత్రంలో బాలీవుడ్ భామలు హ్యూమా ఖురేషి, టారా సుటారియా కీ రోల్స్‌లో నటిస్తుండగా.. అక్షయ్ ఒబెరాయ్ మరో కీలక పాత్ర పోషిస్తున్నాడు. కేజీఎఫ్ ఫ్రాంఛైజీ తర్వాత యశ్ కాంపౌండ్ నుంచి వస్తోన్న సినిమా కావడంతో ఈ ప్రాజెక్టుపై అంచనాలు భారీగానే ఉన్నాయి. టాక్సిక్‌లో రుక్మిణి వసంత్‌ను కీలక పాత్ర కోసం తీసుకున్నారని ఇప్పటికే ఆమెకు సంబంధించిన రెండు షెడ్యూల్స్ కూడా పూర్తయ్యాయని వార్తలు హల్ చల్ చేస్తుండగా.. మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

# తప్పులు వెదకడం సరికాదు



అనుపమ పరమేశ్వరన్ నటించిన నాయికా ప్రాధాన్య చిత్రం 'పరదా' దర్శకుడు ప్రవీణ్ కండ్రేగుల తెరకెక్కించిన ఈ సినిమా ఈనెల 22న విడుదలైన సంగతి తెలిసిందే. సోమవారం నిర్వహించిన థాంక్స్‌మీట్‌లో అనుపమ, ప్రవీణ్, నటుడు రాగ్ మయూర్ తదితరులు పాల్గొన్నారు. అనుపమ మాట్లాడుతూ.. నేను నటించిన వాటిలో 'పరదా' నాకు చాలా ఇష్టం. కొందరు ప్రేక్షకులు వినోదాత్మక చిత్రాలు చూడాలనుకుంటారు. మరికొందరు కథాబలం ఉన్న ఇలాంటి సినిమాలు చూసేందుకు ఆసక్తి చూపిస్తుంటారు. ఎవరి అభిప్రాయం వారిది. 'పరదా'ని ఓ ప్రయోగాత్మక చిత్రంగా పేర్కొంటూనే కొందరు అందులో తప్పులు వెతుకుతున్నారు. సినిమానే కాదు వ్యక్తిగత జీవితంలోనూ మనం ఏదైనా కొత్తగా ప్రయత్నిస్తే.. మిశ్రమ స్పందనే వస్తుంది. కమర్షియల్ చిత్రంలో వేయి తప్పులు ఉన్నా పట్టించుకోరు. కానీ, నాయికా ప్రాధాన్య చిత్రాల విషయంలో పరిస్థితి భిన్నంగా ఉంటుంది. మేం పడిన కష్టాన్ని గుర్తిస్తే చాలని కోరుకుంటున్నా. మీరు ప్రోత్సహిస్తే ఇలాంటి కొత్త కంటెంట్ చిత్రాలు వస్తాయని అభిప్రాయం వ్యక్తంచేశారు. తెలుగు ప్రేక్షకులు ఆదరిస్తారన్న ఆశతో లేడీ ఓరియెం-టెడ్ మూవీ తెరకెక్కించానంటూ దర్శకుడు ప్రవీణ్ భావోద్వేగానికి గురయ్యారు. ప్రతి సినిమాలో పాజిటివ్, నెగెటివ్ ఉంటాయి. 'పరదా' విషయంలో భూతద్దంలో చూసి మరీ తప్పులు వెతికి, దాన్ని హైలైట్ చేస్తున్నారు. మంచి కం-టె-ంట్‌ను వదిలేస్తున్నారు.

సినిమా విడుదలై రోజులే అయింది. దాన్ని అప్పుడే జడ్జ్ చేయొద్దు. తెలుగులో ఇలాంటి కాన్సెప్ట్ సినిమా రాలేదని అనుకుంటు-న్నా. ముఖం కనిపించకుండా నటించేందుకు ఏ హీరోయిన్ అంగీకరిస్తుంది? కథను నమ్మి అనుపమ ఇందులో నటించింది. ఆమెకు జాతీయఅవార్డు రావాలని ఆకాంక్షిస్తున్నానని అన్నారు.

# కెజిఎఫ్ నటుడు దినేశ్ మృతి



సినీ పరిశ్రమలో విషాదం నెలకొంది. యష్ హీరోగా వచ్చిన కేజీఎఫ్ లో బాంబే డాన్ శెట్టి పాత్రలో నటించిన దినేష్ మంగళూరు కన్నుమూశారు. కొన్ని నెలలుగా అనారోగ్యంతో చికిత్స తీసుకుంటున్న ఆయన.. సోమవారం ఉదయం ప్రాణాలు విడిచారు. ఈ విషయాన్ని దినేష్ కుటు-ంబం తెలిపింది. ప్రస్తుతం ఆయన వయసు 63 ఏళ్లు. అంతకు ముందు ఎన్నో సినిమాల్లో నటించిన ఆయనకు కేజీఎఫ్ మూవీతో మంచి గుర్తింపు లభించింది. ఆయన మృతిపట్ల సినీ ప్రముఖులు సంతాపం తెలుపుతున్నారు. మంగళవారం సాయంత్రం ఆయన అంత్యక్రియలు జరగనున్నాయి. దినేష్ కేవలం నటు-డిగానే కాకుండా ఆర్ట్ డైరెక్టర్ గా ఎంతో ఫేమస్. దాదాపు 200లకు పైగా సినిమాలకు ఆర్ట్ డైరెక్టర్ గా పనిచేసి శాండల్ వుడ్ లో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. వీర మదకరి, చంద్రముఖి ప్రాణసకి, రాక్షస వంటి సినిమాలు ఆయనకు మంచి గుర్తింపును తెచ్చిపెట్టాయి.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,